# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 5, ఫిబ్రవరి 2025 | 16 పేజీలు




## నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి



16లో..

2 లో..



# మినీజాతరకు ముస్తాబైన పనులు..

**సర్వాంగసుందరంగా దేవాదాయ శాఖ పనులు..**

**పనులను పర్యవేక్షిస్తున్న ఈఓ**

**ఊపిరి పీల్చుకున్న పూజారులు, జిల్లాపాలన అధికారులు..**

**పెరిగిన భక్తుల రద్దీ**

తాడ్వాయి, ప్రభాతవార్త : మినీజాతరకు దేవాదాయ శాఖ అద్వర్యంలో చేపట్టిన పనులు దాదాపుగ పూర్తయినాయి. ఈ శాఖ ద్వారచేసిన పనులు మొత్తానికి సర్వాంగ సుందరంగా రూపొందించారు. ఈపనులు మొదటగా అన్నిశాఖల పనులకంటే ముందస్తుగా పూర్తి చేయడం ఆశాఖ అధికారులు పనితనానికి నిదర్శనంగా ఉందని భక్తులు అంటున్నారు. భక్తులు రాక పెరిగింది. అంతేకాకుండా మినీజాతర పండుగ వారంరోజులే ఉంది. ఈక్రమంలో వేలు దాటు తున్నారు.

జంపన్నవాగులో పనులు సిద్ధం : జంపన్నవాగులో పనులు సిద్దమైనాయి .భక్తులుస్నానాలు చేసెందుకు నల్లాలను పూర్తిచేసి అందుబాటులోకి తెచ్చారు ఆదివారంరోజునె నల్లాలు నడుస్తున్నాయి. భక్తులు చల్లటినీళ్లతొ పుణ్యస్నానాలు చేయడం సంతోషం వ్యక్తంచేస్తున్నారు. పనులు చేయించిన దేవాదాయ శాఖఅధికారులుకు భక్తులు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



16 లో..



# ఘాట్ రోడ్డు విస్తరణకు మోక్షమెప్పుడో!

## త్వరలో జరిగే మహాజాతరకు భక్తులకు ఇబ్బందులు తప్పవా!

జనగామ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త : ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి రాష్ట్రంలోనే ఓ ప్రత్యేకత ఉంది. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు లక్షల సంఖ్యలో దేవస్థానానికి తరలివస్తుంటారు. ప్రతీ సోమవారంతో పాటు వార్షిక బ్రహ్మోత్సవాలు, మహాశివరాత్రి జాతర, కార్తీక మాసోత్సవాలు, అఖండ దీపోత్సవం, శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతుంటారు. ప్రత్యేక మొక్కులు చెల్లించుకుంటారు. అలాగే ముఖ్యపండుగలతో పాటు సెలవు రోజుల్లోనూ రద్దీ ఎక్కువగా ఉంటుంది. అయితే ఈ ఆలయానికి గుట్టపైకి వెళ్లడానికి ఒకటే ఘాటు రోడ్డు ఉండడంతో వాహనాలు, కార్లు, ఆటోలు, ఇతర వాహనాల్లో వచ్చే భక్తులు తీవ్రఇబ్బందులు పడుతుంటారు.



2వ పేజీలో

# కుంబాభిషేకం మహోత్సవాల నిర్వహణపై కలెక్టర్ సమీక్ష



ప్రభాత వార్తా ప్రతినిధి, భూపాలపల్లి: కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరంలో ఈ నెల 7వ తేది 9వ తేదీ వరకు నిర్వహించనున్న కుంభాభి షేకం మహోత్సవాలకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో కుంభాభి షేకం మహోత్సవాలు నిర్వహణపై దేవాదాయ, పంచాయతి రాజ్, విద్యుత్, వైద్య, ఇరిగేషన్, పోలీస్, అగ్నిమాపక, ఆర్టీసీ, సమాచార శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం బస్టాండ్ నుండి గోదావరి నది వరకు మరియు బస్టాండ్ వద్ద గల దేవస్థానం ఆర్చి గేటు నుండి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ముందుగల ఆర్చ్ గేట్ వరకు మరియు దేవస్థానం బయట ఆవరణ మొత్తం..




16 లో..

# మన అగ్రిటెక్‌లో నూతన డ్రోన్ స్ప్రేయర్ ఆవిష్కరణ

**ముఖ్య అతిధులుగా హాజరైన మార్కెట్ గ్రేడ్ సెక్రటరీ నిర్మల,ఇతర ప్రముఖులు**

వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త : సాంకేతిక పరిజ్ఞానాన్నీ అందిపుచ్చుకుని నేటి ఈ మానవ లోకం ఎంతో ముందడుగు వేస్తున్నదని అనుకున్నదే తడవుగా నిమిషాల్లో అనుకున్న పనిని పూర్తి చేసే విధంగా ఆధునికరణ చెందిందంటే అతిశయోక్తి కాదు నేడు వ్యవసాయ రంగంలో సైతం సాంకేతిక పరిజ్ఞానంతో ఒక్కో అడుగు ముందుకు వేస్తున్న తరుణంలో వ్యవసాయ రంగాన్ని మరింత సులభతరం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చే ఆమోదించబడిన ప్రముఖ సంస్థ దక్ష కంపెనీ వారు మన అగ్రిటెక్ అధినేత పాషికంటి రమేష్ నేతృత్వంలో మంగళవారం వరంగల్ ఎనమాముల లోని మన అగ్రిటెక్ లో డ్రోన్ స్ప్రేయర్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎనమాముల మార్కెట్ గ్రేడ్ సెక్రటరీ నిర్మల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

# ఘాట్ రోడ్డు విస్తరణకు మోక్షమెప్పుడో..!

మొదటిపేజీ తరువాయి

ఘాట్ రోడ్డు వెడల్పు సరిగా లేకపోవడంతో మలుపుల వద్ద ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. త్వరలోనే మహాశివరాత్రి జాతర మొదలుకానుంది. ఈ నేపథ్యంలో రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు.

**-వాహనాలు అధికంగా.. ఘాట్ రోడ్డు ఇరుకుగా..:**

సోమేశ్వరాలయానికి ఏటేటా లక్షలసంఖ్యలో భక్తులు దర్శనానికి తరలి వస్తుంటారు. ఒక్క మహాశివరాత్రి జాతరకే దాదాపు ఐదురోజుల్లోనే సుమారు రెండులక్షల మంది భక్తులు వస్తారు. ఆ సమయంలో గుట్టపైకి వాహనాలను అనుమతించరు. మిగతారోజుల్లో మాత్రం భక్తులు వాహనాలనుపైకి తీసుకెళ్తుంటారు. ఘాటురోడ్డు ఇరుకుగా ఉండడంతో పలుచోట్ల ప్రమాదకర మలుపులు కూడా ఉండడంతో రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. వాహనాలతోపాటు సాధారణ భక్తులుకూడా ఇబ్బందులు పడుతుంటారు. దశాబ్దాలుగా ఈ సమస్య ఇలాగే ఉన్న పరిష్కారం మాత్రం ఎవరూ చూపడంలేదు. అధికారులు, పాలకులు ఏమాత్రం పట్టించుకోవడంలేదు. ఇప్పటికైన ఘాట్ రోడ్డు సమస్య పరిష్కారానికి చొరవ తీసుకోవాల్సిన అవసరం ఉందని భక్తులు వాపోతున్నారు. పర్యాటక అభివృద్ధి పనుల్లో ఆలయాన్నిమాత్రం సుందరంగా తీర్చిదిద్దారు. కానీ... ఘాట్ రోడ్డు విస్తరణ, మరమ్మత్తు పనులను మాత్రం విస్మరించారు.

**ప్రధాన సమస్యలు.. పరిష్కారాలు..:**

ప్రతీ సోమవారం పదివేల నుంచి 15వేలమంది భక్తులు దర్శనానికి వస్తుంటారు. వారంతా సొంత, ప్రైవేటు వాహనాలతో దర్శనానికి వచ్చి స్వగ్రామాలకు వెళ్తారు. రోడ్డు ఇరుకుగా ఉండడంతో దిగువ నుంచి పైవరకు వాహనాలను పార్కింగ్ చేస్తుంటారు. ఆ సమయంలో నడుచుకుంటూ వెళ్లే భక్తులకు ఇబ్బందిగా మారుతుంది. అసలు ఇప్పటివరకు దేవస్థానం ఆధ్వర్యంలో ఎక్కడ సరైన పార్కింగ్ స్థలంకూడా లేదు. దీంతో వారు గుట్టపై ఉన్న ఘాట్ రోడ్డుపైనే పార్కింగ్ చేస్తుంటారు. ఫలితంగా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. మెట్ల మార్గంలో దర్శనానికి వెళ్లే భక్తులు ఆలయ పరిసరాలలోనే వాహనాలను పార్కింగ్ చేస్తుంటారు. అలాగే ముఖ్యరోజులు, సెలవులు, పండుగల సమయంలో గుట్టపైకి చిన్నపెద్ద అని తేడా లేకుండా వాహనాలను విరివిగా పార్కింగ్ చేస్తున్నడంతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతుంది. గంటలకు కొద్ది సమయం వాహనాలతోనే గడపాల్సి వస్తుందని భక్తులు వాపోతున్నారు. దేవస్థానం ఆధ్వర్యంలో ప్రత్యేక పార్కింగ్‌స్థలం ఏర్పాటు చేస్తే కొంతమేర ఉపయోగకరంగా ఉంటుందని భక్తులు అభిప్రాయపడుతున్నారు.

**- ఉన్నతాధికారులకు విషయం తెలియజేస్తా..: మోహన్ బాబు (సోమేశ్వరాలయ ఈవోఘాట్)**

రోడ్డు విస్తరణ అంశాన్ని పాలకులు, దేవాదాయ ధర్మదాయ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తా. పండుగలు ప్రధాన రోజుల్లో వాహనాలను గుట్టపైకి వెళ్ళనీయకుండా చర్యలు తీసుకుంటున్నాం. సిబ్బంది, అర్చకులు విధుల్లో భాగంగా వారిసొంత వాహనాలను గర్భగుడి వరకు తీసుకెళ్లి పార్కింగ్ చేయడం ఇకనుంచి మానుకోవాలి. లేనిచో చర్యలు తప్పవు.





# మినీజాతరకు ముస్తాబైన పనులు..

మొదటిపేజీ తరువాయి

గతంలో కూడ ఇదేవిధంగా ముందస్తుగా పూర్తిచేసి అందరి ప్రశంసలు పొందారు. ఈపనులను దేవాదాయ అధికారులు, సిబ్బంది క్రాంతికుమార్, రాజేశ్వరరావు మధుకర్, రఘుపతి, దనుంజయ, బాలకృష్ణ వీరన్న, సంపత్ పనులను చేయించారు.

**అమ్మవార్ల ఆలయాలు!!**

మేడారంలో సమ్మక్క ఆలయం,కన్నెపెల్లిలోని సారలమ్మ గుడిని పనులు పూర్తి చేయించారు. ఆలయంచుట్టు రంగులువేసి హైమాస్ లైట్లను పెట్టారు రాత్రసమయంలో ద్దైవద్ర్శనం చేసుకున విధంగా ఎండోమెంట్ అధికారులు ఏర్పాట్లు పరిశీలించారు.గద్దెలచుట్టు హైమస్ లైట్ల ఏర్పాట్లను సైతం మినీజాతరకు ముస్తాబైన పనులు. సర్వాంగసుందరంగా దేవా దాయ శాఖ పనులు, పనులను పర్యవేక్షి స్తున్న ఈఓ.

**ఊపిరి పీల్చుకున్న పూజారులు, జిల్లాపాలన అధికారులు..**

మినీజాతరకు దేవాదాయ శాఖ అద్వర్యంలో చేపట్టిన పనులు దాదాపుగ పూర్తయినాయి. ఈ శాఖ ద్వారచేసిన పనులు మొత్తానికి సర్వాంగ సుందరంగా రూపొందించారు. ఈపనులను మొదటుగా అన్నిశాఖల పనులకంటే ముందస్తుగా పూర్తి చేయడం ఆశాఖ అధికారులు పనితనానికి నిదర్శనంగా ఉందని భక్తూలు అంటున్నారు. భక్తులు రాకపెరిగింద .అంతేకాకుండా మినీజాతర పండుగ వారంరోజులే ఉంది. ఈక్రమంలో వేలు దాటు తున్నారు .

# 7న దండోరా మహాప్రదర్శనకై మాదిగ విద్యార్థుల సన్నాహకసదస్సు

**- ప్రొ. ఫార్మసీ డీన్ గాదె సమ్మయ్య**

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :**

ఈనెల 7న జరగబోయే వేలగొంతులు.. లక్షల డప్పులు దండోరా మహా ప్రదర్శనకై మాదిగ విద్యార్థుల సన్నాహక సదస్సుకు సంకన డప్పుతో హైదరాబాద్‌కు వేలాదిసంఖ్యలో తరలిరావాలని ఫార్మసీ డీన్ ప్రొ.గాదె సమ్మయ్య పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ షెడ్యూల్ కులాలలో రెండు కులాలు మాత్రమే రిజర్వేషన్ ఫలాలను అనుభవిస్తున్నాయని, అన్ని ఉపకులాలు ఫలాలు అందుకుంటే వారికి న్యాయం చేకూర్చినట్లు అవుతుంది. ఈ రెండు కులాలు మాత్రమే రిజర్వేషన్ పొంది ఫలాలను అనుభవిస్తే మిగతా అన్ని ఉప కులాలకు అన్యాయం జరుగుతుంది కాబట్టి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు అన్ని కులాలకు సమానంగా రిజర్వేషన్ ఫలాలు అందాలని 30 సంవత్సరాలుగా పోరాటం చేస్తూ ఉప కులాలకు న్యాయం చేకూర్చే విధంగా జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్ ఫలాలను అందరికీ అందే విధంగా చేశారు అని తెలిపారు. మంగళవారం కాకతీయ యూనివర్సిటీ రెండవ గేటు నుండి మెయిన్ లైబ్రరీ వరకు డప్పు చప్పులతో లీలీనీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొచ్చు తిరుపతి మాదిగ ఆధ్వర్యంలో ర్యాలీ తీయడం జరిగింది. పద్మశ్రీ అవార్డు మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరగబోయే "లక్షల డప్పుల వెయ్యిల గొంతులా" వేలాదిగా విద్యార్థులు సంకన డప్పుతో హైదరాబాద్ కు వేలాది సంఖ్యలో తరలి రావాలని పిలుపు నివ్వడం జరిగింది.. విశిష్ట అతిథులుగా పాల్గొన్న మంద కుమార్ బొడ్డు దయాకర్ మాదిగ కవి రచయిత మిట్టపల్లి సురేందర్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ల ఏబిసిడి వర్గీకరణ తక్షణ అమలు చేయాలని ఈ యొక్క ర్యాలీ తీయడం జరిగింది.. యూనివర్సిటీ నుండి అధ్యాపకులు మరియు పరిశోధక విద్యార్థులు విద్యార్థులు భుజాన డప్పు వేసుకొని మాదిగల సంస్కృతిక సభకు తీసుకొని రావాలని ప్రపంచంలో అతిపెద్ద భారీ సంస్కృత మహా ప్రదర్శన లక్షల డప్పులతో రావాలని పిలుపునివ్వడం జరిగింది.. యూనివర్సిటీ అన్ని విద్యార్థి సంఘాల నాయకులు మద్దతిస్తూ సంఘీభావంగా ర్యాలీలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా.పుల్ల శ్రీనివాస్, డా.సంకినేని వెంకట్ మాదిగ. డా. గజ్జల మల్లేష్, డా.మోహన్ డా..రాజ్ కుమార్ డా..సుధాకర్ మంద భాస్కర్ కమ్మురి శ్రీనాథ్ మాదిగ, విద్యార్థి సంఘాల నాయకులు మంద వీరస్వామి, కన్నం సునీల్ బైరపాక ప్రశాంత్, ఒంటేర్ చక్రి, ఎల్పూరి సాయి, కత్తపల్లి ప్రశాంత్, బొట్ల మనోహర్, కొమురయ్య, కేతపాక ప్రసాద్, కొలకట్ల సుమన్, శ్యామ్ బొక్క మొగిలి, విద్యాలయా అన్ని విద్యార్థి సంఘాల నాయకులు మద్దతిస్తూ సంఘీభవంగా ర్యాలీలో పాల్గొన్నారు.

# సమగ్ర సర్వే అశాస్త్రీయం

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేరిపోర్టు అశాస్త్రీయంగా ఉంది కాబట్టి సర్వేరిపోర్ట్‌ను వ్యతిరేకిస్తున్నామని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునహరి శేషు తెలియజేశారు. సర్వేరిపోర్టకు వ్యతిరేకంగా కేయూ దూరవిద్యా కేంద్రంలోని పూలేవిగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసిన సందర్భంగా డాక్టర్ శేషు మాట్లాడుతూ కులగణన నివేదికలో బీసీలను 46శాతం తక్కువచేసి చూపించడాన్ని వ్యతిరేకిస్తున్నామని తెలియజేశారు. 2014లో అప్పటి ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో 51శాతం ఉన్న బీసీ జనాభా 46శాతానికి ఎలా తగ్గిపోయిందని ప్రశ్నించారు. 2011జనాభా లెక్కల ప్రకారంగా తెలంగాణ జనాభా 3.51కోట్లుగా ఉంటే పది సంవత్సరాల తర్వాత రాష్ట్ర జనాభా 3.54కోట్లుగా ఎలా ఉంటుంది. 18అగ్రకులాల జనాభా 15.79శాతంగా ఉంటే 134కులాల బీసీ జనాభా 46శాతమే ఎలా ఉంటుంది. బీసీలకు నష్టం చేస్తూ అశాస్త్రీయంగా ఉన్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేని వ్యతిరేకిస్తున్నామని తెలియజేశారు. కార్యక్రమంలో బిసి నాయకులు దారబోయిన సతీష్ వినయ్‌చారి డాక్టర్ పాలడుగుల సురేందర్ వేణుచారి, డాక్టర్ రమేష్, బంక రాకేష్, బండి డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

# పరిశుభ్రతే సంపూర్ణ ఆరోగ్యానికి సోపానం

**-జండర్ స్పెషలిస్టు రమాదేవి**

**నల్లబెల్లి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

వ్యక్తి గత పరిశుభ్రతే సంపూర్ణ ఆరోగ్యానికి సోపానమని జండర్ స్పెషలిస్టు రమాదేవి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బేటీపడావో బేటీ బచావో కార్యక్రమం పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి రాజమణి ఆదేశానుసారం పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించే కార్యక్రమం పాఠశాల ప్రత్యేకాధికారి సునీత అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రమాదేవి మాట్లాడుతూ బాలికల చదువు, ప్రాముఖ్యత మొబైల్ సోషల్‌మీడియా దుష్ప్రచారాల ప్రభావం లైంగిక వేదికల నిరోధక చట్టంపై అవగాహన బాల్య వివాహాల నిషేధ చట్టం, బాలల అక్రమ రవాణాతో పాటు ఆడపిల్లల హక్కుల గురించి సఖి అనే కార్యక్రమాలపై ప్రత్యేక అవగాహన కల్పించినట్లు ఆమె పేర్కొన్నారు. బాలికలు ఆపద సమయంలో 100, 1098, 181, 112, 14567, 155326, 1930 గురించి వివరించడంతో పాటు సంప్రదించాలని విద్యార్థులకు సూచించారు. బాలికలకు రుతుక్రమంలో వచ్చే సమస్యలు, వ్యక్తిగత శుభ్రత ఆరోగ్యం గురించి ఆహార నియమ పద్ధతులను ఆమె బాలికలకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది జ్యోతి, శ్రీమాత, జమునరాణి, అరుణ, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**రఘునాథపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :**

బీజేపీ మండలపార్టీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి మోడీ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ మోడీ చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈసందర్భంగా మండల అధ్యక్షుడు పుప్పాల వేణు మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రధాన మంత్రిగా 3వసారి అధికారంలోకి వచ్చాక కేంద్రఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ నేతృత్వంలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో వార్షిక ఆదాయం 12లక్షలు అంటే నెలకు లక్షరూపాయల ఆదాయం ఉన్నా ఎలాంటి పన్ను కట్టాల్సిన అవసరం లేని బడ్జెట్ రూపొందించారని, రైల్వేశాఖ మంత్రి అశ్వినివైష్ణవ్ బడ్జెట్లో తెలంగాణ రైల్వేకు 537కోట్లు కేటాయించారని, రైతులకు పంటరుణాలు మూడు నుంచి అయిదులక్షల వరకు పెంచారని, 60సంవత్సరాలు పైబడిన వారికి పన్ను మినహాయించారని అన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి సల్లవాసుదేవ రెడ్డి, బొళ్ళఅఖిల్, చెవ్వరాజు, ధరావత్ కిషన్, ఆకుల రామచంద్రం, సుధాకర్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీ ఏర్పాటు కోసం అడహక్ కమిటి ఎన్నిక

**నర్సంపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

రాష్ట్రంలో నూతన రాజకీయ పార్టీ ఏర్పాటు కోసం బహుజనులు ఏకం కావాలని నర్సంపేటలో మంగళవారం నూతన అడహాక్ కమిటిని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ కన్వీనర్‌గా జన్ను సాంబయ్య, కోకన్వీనర్లుగా బుర్రి సాగర్, అంకేశ్వరపు రమేష్, మాదాసి బిక్షపతి, లావుడ్య మధుకర్‌నాయక్, శ్రీరాముల పైడి, ఎడ్ల రవిముదిరాజ్, జనుగుల శ్రీకాంత్, తనుగుల రామచంద్రు, నక్క బిక్షపతి, పొలెపాక అరుణ్‌కుమార్, కొంగర సూర్యారావు, బుర్రి కుమారస్వామి, కీసరి రజిత, బానాల మరియా, బుర్రి సాంబలక్ష్మి, బొటికె మౌనికలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా జన్ను సాంబయ్య మాట్లాడుతూ ఎన్ని తరాలు మారిన బహుజనులు అధికారానికి నోచుకోవడం లేదని స్వయం శక్తిగా స్వయం పాలన కోసం, రాజకీయ వేదికను ఏర్పాటు చేయబోతు న్నామని తెలిపారు. ఏ రాజకీయ పార్టీ వచ్చిన బహుజనుల బతుకులు మారలేదని ఇప్పటికి బానిసలుగానే బ్రతుకు తున్నారన్నారు. కొంత మంది ఉన్న వర్గాల చేతుల్లో అధికారం బంది అయిందని దోపిడి వ్యవస్థ కొనసాగుతుందని, బహుజనుల రాజ్యాధికారమే ధ్యేయంగా నూతన రాజకీయ పార్టీని స్థాపించనున్నట్లు తెలిపారు.

# 50 ఆకుల తునికాకు కట్టకు రూ.6 చెల్లించాలి

**నర్సంపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 50 ఆకుల తునికాకు కట్టకు రూ.6 చెల్లించాలని కాంట్రాక్టర్లకు సముచితమైన రేట్లకు టెండర్లను కేటాయించాలని సకాలంలోని ప్రూనింగ్ పనులు చేపట్టాలని భారత రైతు కూలీ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కారనదర్శి కోటి సోమన్న డిమాండ్ చేశారు. కొనేనండ్లుగా పెండింగ్‌లో ఉన్న బోనస్ ఆకు సేకరణకు ముందే ఆదివాసీలకు చెల్లించాలని డిమాండ్ చేశారు. తునికాకు సేకరణలో, కూలీ కాలంలో ఏ ప్రమాదంలో కూలీలు చనిపోయినా రూ.25లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు.

# కేయూ బ్రాండ్ ఇమేజ్ పెంచుదాం

**ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :**

"కాకతీయ యూనివర్సిటీ బ్రాండ్ ఇమేజ్ పెంచుదాం" అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ సెనెట్‌హాల్ లో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం అధ్యక్షతన రెగ్యులర్ అధ్యాపకుల సమావేశం ఏర్పాటు చేసిన సంద ర్భంగా అధ్యాపకులనుద్దేశించి ప్రసం గించారు. యూనివర్సిటీ అధ్యా పకుల పదవి విరమణ వయస్సు పెంచినందుకు అభి నందనలు తెలిపారు. యూనివర్సిటీ విద్యకు శుభసూచకం అన్నారు. గతమూడు సంవత్సరాలుగా రావలసిన 31కోట్లకు సంబందించిన బడ్జెట్ ఆర్డర్ వచ్చిందన్నారు. రుసా నిధులుకూడా అందుబాటులోకి వచ్చాయని, రెండవ లేదా మూడవ వారంలో హైదరాబాద్‌లో రుసా అధికారులతో జరుగు సమా వేశంలో ఫైనల్ అవుతాయన్నారు. దానితో విశ్వవిద్యాలయంలో పరిశోధన వేగవంతం అవుతుంది అన్నారు. న్యాక్ తి డబల్ ప్లస్ యూనివర్సిటీగా తీర్చి దిద్దుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

గార్ల, ఫిబ్రవరి4 (ప్రభాతవార్త): విద్యార్థులు మానసికంగా ఆరోగ్యంగా ఉండి విద్యనభ్యసించాలన్నా, భవిష్యత్‌లో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలన్నా ఆరోగ్యంగా ఉండాలని అందుకు విద్యతో పాటు ఆరోగ్యంపై ప్రతిఒక్కరు ప్రత్యేక శ్రద్ధచూపాలని తిరుమల తిరుపతి దేవస్థాన మహబూబాబాద్ జిల్లా ప్రచార మండల సభ్యులు మాళోత్ రాములునాయక్, విశ్వశాంతివిద్యాలయ కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గాప్రసాద్, బీరవెల్లి సంజీవరెడ్డి,లు అన్నారు. రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకొని టిటిడి జిల్లా ప్రోగ్రాం అధికారి కృష్ణమూర్తి వారి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక విశ్వశాంతి విద్యాలయంలో ప్రిన్సిపాల్ పసుపులేటి రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విద్యార్థులతో సూర్యనమస్కార యోగాసనాల కార్యక్రమంలో విద్యాలయ కరస్పాండెంట్ వడ్లమూడి దుర్గాప్రసాద్, బీరవెల్లి సంజీవరెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొనగా ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులతో కలిసి యోగాసానాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా



విద్యార్థులతో వివిధ సూర్య నమస్కార యోగాసానాలు వేయించి ప్రతి ప్రాణం ఉన్న ప్రతిజీవికి, మొక్కలు, చెట్లకు సూర్యరశ్మి కిరణాలు సోకకుండా మనుగడ సాగించలేదని, ఆరోగ్యంగా ఉండాలంటే నిత్యం అత్యవసరమేనని, అటువంటి యోగాసానాలు నిత్యం చేయడం వలన మానసికంగా ఆరోగ్యంగా ఉంటు అన్నిరంగాల్లో చురుకుగా ఉంటు ఉన్నత శిఖరాలు అధిరోహించగలుగుతారని అన్నారు. సూర్యరథానికి కూర్చిన ఏడు గుర్రాలు ఏడువారాలకు, పన్నెండు చక్రాలు, పన్నెండు రాశులకు సంకేతాలని, పన్నెండు రాశులను పూర్తి చేయడానికి సూర్యరథానికి ఒకయేడాది పడుతుందన్నారు. ఆరోగ్యాన్ని ప్రసాదించే సూర్యుడికి ప్రతిఉదయం ఎదురుగా నిలిచి నమస్కరించి యోగాభ్యాసం చేసే ఆచారం అనాదినుండి వస్తుందని సూచించారు. బాహ్యప్రపంచాన్ని వెలిగించడంతో పాటు అంతరంగంలో ఆవరించిన అజ్ఞాన అందకారాన్ని తొలగించే జ్ఞానదీపం రవిబింబం అందుకే రథసప్తమి పర్వదినాన సూర్యభగ వానుడు పూజలందుకుంటారని ఆయన సూచించారు. జీవితకాలం ఆరోగ్యంగా ఉండాలంటే యోగాసానాలను తప్పక ప్రతిదినం వేయాలని అలసత్వం చేయరాదని అవగాహన చేశారు. టిటిడి జిల్లా ప్రచార మండలి ఆధ్వర్యంలో ఆరోగ్యానికి ప్రయోజనం కలిగించే ఆసనాల కార్యక్రమం మావిద్యార్థుకు కలిగించినందుకు టిటిడి దేవస్థానానికి, సభ్యులకు ప్రిన్సిపాల్ రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు, ఉపాధ్యాయసిబ్బందికి పాయసాన్న ప్రసాదం అందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తదితరులున్నారు.

# నర్సంపేటలో గ్రామాల విలీన ప్రక్రియ

**-మున్సిపాలిటీ విస్తీర్ణం ప్రక్రియ సవ్యంగా జరగలేదు**

**-నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**



నర్సంపేట, ఫిబ్రవరి 4, (ప్రభాతవార్త): నర్సంపేటలో గ్రామాల విలీన ప్రక్రియ, మున్సిపాలిటీ విస్తీర్ణం ప్రక్రియ సవ్యంగ జరగలేదని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నర్సంపేట రూరల్ మండలం ఎంపిటిసిల డిలిమిటేషన్ ప్రక్రియ పూర్తిగా లోప భూయిష్టంగా ఉందని, నిబంధనలను పూర్తిగా తుంగలో తొక్కి కాంగ్రెస్ పార్టీ సూచనల మేరకు ఎమ్మెల్యే నిర్ణయం మేరకు అధికారులు ప్రవర్తిస్తున్నారని ప్రజల భాగస్వామ్యం గానీ, ప్రతిపక్ష పార్టీలతో నిర్వహించిన సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు బుట్టదాఖలు చేశారు. జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళితే ప్రభుత్వం నిర్ణయం అని చెప్తున్నారు. గతంలో నేను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పాతముగ్గుంపురం గ్రామపంచాయతీ ప్రజల కోరిక మేరకే ప్రత్యేక గెజిట్ ద్వారా జీవో విడుదల చేసి చెన్నారావుపేటలో విలీనం చేయడం జరిగింది. ప్రజాపాలన అని చెప్పుకునే కాంగ్రెస్ నాయకులు గతంలోనే చెన్నారావుపేటలో అంతర్లీనమైన పాతముగ్గుంపురం గ్రామాన్ని చెన్నారావుపేట రూరల్ మండలానికి కలిపి గురిజాల ఎంపిటిసి పరిధిలోకి తీసుకురావడం అనేది ప్రజలకు పూర్తిగా అన్యాయం చేయడమే, రాజుపేట గ్రామాన్ని కలుపుతున్నామంటూ మొదట గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. మళ్లీ తప్పు చేశామని చెంపలు వేసుకొని రాజుపేట గ్రామ విలీనం రద్దు చేస్తున్నామంటూ మళ్లీ నోటిఫికేషన్ విడుదల చేశారు. రాజుపేట గ్రామ శివారు దాటి కిలోమీటర్ దూరంలో ముత్తోజిపేట గ్రామం ఉంటుందని ముత్తోజిపేట గ్రామాన్ని విలీనం చేస్తున్నామంటూ నోటిఫికేషన్ విడుదల చేస్తూ మ్యాపింగ్ చేశారు. నర్సంపేట నుంచి ముత్తోజిపేటకు రవాణా మార్గం ఎల్ల ఉన్నదో స్థానిక ఎమ్మెల్యే చెప్పాలన్నారు. ప్రజల అభిప్రాయం స్వీకరించకుండా గ్రామ సభలు నిర్వహించకుండా ప్రజలు రేషన్‌షాప్‌కు వెళ్లి పెట్టిన సంతకాలు సేకరించి గ్రామ సభలు జరిగి ప్రజలు ఆమోదం పలికినట్లు రికార్డులు సృష్టించి ఈ విలీనానికి కాంగ్రెస్ ప్రభుత్వం పాలుపడ్డదన్నారు. నర్సంపేట మున్సిపాలిటీ విస్తరించాలని మున్సిపాలిటీ ప్రజలు ఎవరైనా అడిగారా..? మున్సిపాలిటీలో విలీనమైన గ్రామ ప్రజలు స్థానిక ఎమ్మెల్యేను కలిసి మున్సిపాలిటీలో విలీనం చేయాలని కోరారు. కేవలం ఉపాధిహామి పథకం మీద దెబ్బ కొట్టే ప్రయత్నం చేశారు. గ్రామాలు విలీనం కావడం వల్ల నిధులు ఎక్కువగా వస్తాయని దుష్ప్రచారం చేశారన్నారు. ముఖ్యమంత్రికి ఇక్కడ ఉన్న ఎమ్మెల్యేకు అసలే పడదని, మరి నిధులు ఎలా వస్తాయో తెలియజేయాలన్నారు. ఇది ప్రజాపాలనలా లేదు పిచ్చోళ్ల పాలనలా ఉందన్నారు. కేవలం విలీన గ్రామాల పరిధిలో ఉన్న వేలాది ఎకరాల అసైన్మెంట్ ఇతర భూములపై ముఠాల కన్ను పడిందని కాబట్టే ఈ గ్రామాల విలీనమన్నారు. ఇత పెద్ద ప్రక్రియ జరుగుతున్నప్పుడు ఒక్కసారైన స్థానిక ఎమ్మెల్యే లేదా కాంగ్రెస్ ప్రభుత్వం గాని మున్సిపల్ అడ్మిషన్ అధికారులతో, రెవిన్యూ అధికారులతో, పంచాయతీరాజ్ అధికారులతో ముగ్గురు కలిసి సమీక్ష ఎప్పుడైనా జరిపారా అన్నారు. ఇలాంటి సమావేశాలు నిర్వహించకుండా తీసుకున్న నిర్ణయం వల్లే ఈ గందరగోలాలన్నీ నర్సంపేట మున్సిపాలిటీ విలీన ప్రక్రియ పట్ల ఏఏ గ్రామాలను ఎందుకు కలిపారు. అడిగిన ప్రశ్నలను సమాదానం చెప్పాలన్నారు. రూరల్ మండలంలో ఏడు ఎంపిటిసిలను ఏ విధంగా ఏ ప్రతిపాదికన క్రింద డిలిమిటేషన్ చేశారో జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులు బాధ్యత వహించి సమాదానం చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ స్టేట్ మాజీ డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకటరెడ్డి మండల పార్టీ అధ్యక్షులు నామాల సత్యనారాయణ, బిఆర్ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు తదితరులు పాల్గొన్నారు.

## భూమిలేని రైతులను గుర్తించి

# రుణమాఫీ అవకాశం కల్పించాలి

నల్లబెల్లి, ఫిబ్రవరి 4, (ప్రభాతవార్త): భూమి లేని రైతులను గుర్తించి వారికి రుణమాఫీ అవకాశం కల్పించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ సలీంకి వినతిపత్రం అందజేశారు. అనంతరం ప్రజా సంఘాల నాయకులు బట్టు సాంబయ్య, బొట్ల నరేష్ మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలలో పట్టా పాస్‌బుక్ ద్వారా వివిధ బ్యాంకులో క్రాఫ్‌లోన్ పొంది, రైతులు ఇటీవల కాలంలో అనారోగ్య సమస్య, రైతుల కూతుర్ల వివాహం అవసరం నిమిత్తం, ఇతర కారణాలతో భూమి అమ్ముకొని ప్రభుత్వం కల్పించిన రెండు లక్షల రుణమాఫీ ప్రక్రియలో రెండు లక్షల లోపల ఉన్న భూమిలేని నిరుపేద రైతులను గుర్తించి వారికి రుణమాఫీ చేసి వారి కుటుంబాలను ఆదుకోవాల్సిందిగా తహసీల్దార్ ద్వారా జిల్లా కలెక్టర్ కోరారు. కొయ్యడ కుమారస్వామి, బొట్ల సాంబయ్య, బొట్ల నరేష్ రవి, సుధాకర్, రమేష్, పాల్గొన్నారు.

## కుల గణన గౌరవేతన ఇవ్వాలని ఎంపీడీవోకి వినతి

నర్సింహులపేట,(ప్రభాతవార్త): గత నెలలో కుటుంబ కుల సర్వేలో భాగంగా విధులు నిర్వహించిన సిబ్బందికి గౌరవ వేతనం అందించాలని మధ్యాహ్నం భోజన విరామం సమయంలో పిఆర్టియు సంఘం వారి ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కిన్నెర యాకయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా పిఆర్టియు సంఘం బాధ్యులు ఎర్ర పూర్ణచందర్ మాట్లాడుతూ గత సర్వేలో నిర్వహించిన సిబ్బందికి గౌరవేతను అందించాలని సెలవు దినంలో పనిచేసిన వారికి సిసిఎస్ ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు కొండం సంజీవ అనుమాల వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలకు సహకరించండి

**ఎస్సై సురేష్**

నర్సింహులపేట,(ప్రభాతవార్త)



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని స్థానిక ఎస్సై సురేష్ ప్రజలకు అవగాహన కల్పించారు మంగళవారం మండలంలోని పడమటి గూడెం గ్రామంలో స్థానిక ఎన్నికల ఆయా పార్టీల నాయకులు ఎలాంటి ఘర్షణలకు చోటు చేసుకోకుండా ఎన్నికలు సాపుగా జరిగేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు.

## దుర్గామాత వేడుకల్లో బిజెపి నాయకులు

చెన్నారావుపేట, ఫిబ్రవరి 4, (ప్రభాతవార్త)



దుర్గామాత వేడుకల్లో బిజెపి నాయకులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని అమీనాబాద్, పత్తినాయక్‌తండాలోని దుర్గమ్మ ఆలయంలోని వేడుకల్లో మంగళవారం బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి పాల్గొని దుర్గమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిలర్ మెంబర్ దుంకదువా రంజిత్, బిజెవైఎం జిల్లాకార్యదర్శి ఎర్ర రాజు, మురారి విజయ్, బానోతు వెంకన్న, బానోతు దయాకర్, కేసరి సాంబరాజు, కాటి హరిపాల్, తియ శశిధర్, పడిదం హరికృష్ణ, కారెడ్ల గణేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చట్ట వ్యతిరక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు: సీఐ

నెక్కొండ, ఫిబ్రవరి 4, (ప్రభాతవార్త)



అసాంఘీక, చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యతు తప్పవని సీఐ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలం లోని నాగారంలో పోలీస్ కళాజాత కార్యక్రమాన్ని జాగృతి బృందం వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యంగా గ్రామంలోని కులబహిష్కరణ, సీసీ కెమెరాలు, సైబర్ క్రైమ్, ఇవిటీజింగ్, మత్తు పదార్థాల నియంత్రణ, బెల్టుషాపు, గుడుంబా నియంత్రణా, కొత్త చట్టాలు, రోడ్డు భద్రతలపై అవగాహన కల్పించారు. నెక్కొండ ఎస్ఐ మహేందర్, పోలీస్‌కానిస్టేబుల్స్, గ్రామస్తులు పాల్గొన్నారు.




# నులిపురుగులను నిర్మూలిద్దాం

<u>*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో*</u>

జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పకడ్బందీగా నిర్వహించాలని డిఎంహెచ్వో డాక్టర్ మధుసూదన్ అధికారులను ఆదేశించారు. ఎం ఓ లు డాక్టర్లు సూపర్వైజర్లు జూమ్ మీటింగ్ ఏర్పాటు చేసి మాట్లాడారు జాతీయ నులిపురుగుల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు ఒకటి నుంచి 19 సంవత్సరాల వయస్సు గల ప్రతి ఒక్కరికి నులిపురుగుల నివారణ మాత్రలు వేయాలని సూచించారు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలకు ఈ మాత్రలు పంపిణీ చేయాలన్నారు ఫిబ్రవరి 10న అటెండెన్స్ సమయంలో విద్యార్థులకు మాత్రలు వేయాలని తెలియజేశారు ఇంటర్మీడియట్ విద్యార్థులకు సైతం మాత్రలు వేయాలన్నారు నులిపురుగులు పేగుల్లో ఉండి రక్తాన్ని పీల్చుకుంటాయని తద్వారా పిల్లల్లో రక్తహీనత అనిమియా ఏర్పడుతుందని తెలిపారు ప్రతి ఒక్క పిల్లవారికి నులిపురుగుల నివారణ మాత్రలు అందించాలన్నారు



తప్పిపోయిన పిల్లలకు 17వ తేదీన ఈ మాత్రలు వేయాలన్నారు 0 నుండి 19 సంవత్సరాల పిల్లలు 69 652 అంగన్వాడి సెంటర్లు 18 375 స్కూల్ పిల్లలు 46 330 కాలేజ్ పిల్లలు 33 73 వీరందరికీ నులిపురుగు నివారణ మాత్ర అందించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆశలు 413 మంది ఏ ఎన్ ఎం లు 140 మంది అంగన్వాడి సెంటర్లు 604 ఎంఎల్ హెచ్పి లు 51 ఎం ఓ లు 20 సూపర్వైజర్లు 28 ఆర్ బి ఎస్ కే టీం 4 108 వెహికల్స్ పనిచేస్తాయని తెలియజేసినారు ఈ సమావేశంలో మెడికల్ ఆఫీసర్లు, డాక్టర్లు, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## జనరంజకమైన బడ్జెట్‌ని ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం

**బిజెపి మండల అధ్యక్షుడు కూర నవీన్ రావు**

<u>*గణపురం ఫిబ్రవరి 04 ప్రభాతవార్త*</u>



202526 లో జనరంజకమైన బడ్జెట్ ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని బిజెపి మండల అధ్యక్షుడు కూర నవీన్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి బిజెపి మండల అధ్యక్షుడు నవీన్ ఆధ్వర్యంలో పాలభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం 202526 పార్లమెంట్ లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో 12 లక్షల లోపు వార్షిక ఆదాయం ఉన్నవారు ఒక్కరూపాయి కూడా ఇన్కమ్ టాక్స్ కట్టనవసరం లేదని ,రైతులకు కిసాన్ క్రెడిట్ ద్వారా ఋణం గతంలో 3లక్షలు ఉండగా ఇపుడు 5లక్షలకు ఋణపరిమితి పెంచారని తెలిపారు.ఎంఎస్ఎంఈ ద్వారా దేశం లోని 5 లక్షల మంది మహిళలు, ఎస్సీ ఎస్టీ వారు వ్యాపారం చేస్తే వారికీ 2 కోట్ల వరకు ఋణం పొందే అవకాశం కల్పించారు వికసిత్ భారత్ లో భాగంగా భారత దేశాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి జరిగేలా చేస్తున్న ప్రధాని నరేద్ర మోడీ, దేశం ఆభివృద్ధి వైపు అడుగుల వేసేలా బడ్జెట్ రూపొందించిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ కి బిజెపి నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం కళాశాలల విభాగం రాష్ట్ర కన్వీనర్ మంద మహేష్,బిజెపి మండల సీనియర్ నాయకులు సోమ దామోదర్, బొడ్డుల మొగిలి, దుగ్గిషెట్టి పూర్ణ చందర్,బిజెపి మహిళ నాయకురాలు బోల్లం అరుణ, బూత్ కమిటీ అధ్యక్షులు, పెండ్యాల శ్రీకాంత్,తుమ్మల నరేష్,మండల నాయకులు ఆకుల శ్రీనివాస్ ,డాకురి కృష్ణ రెడ్డి,సోషల్ మీడియా ఇంచార్జీ కాసెట్టి. సాయి పటేల్,వేముల రమేష్,కుకట్ల నరేందర్, కంకణాల వంశీ,రేపాక సంతోష్,తుమ్మల నరేష్, భూక్యా హరిలాల్, తూముల శివ తదితరులు పాల్గొన్నారు

## ఎంజీఎం పాఠశాలలో హస్తకళ నైపుణ్య దే వేడుకలు

<u>*గణపురం ఫిబ్రవరి 04 ప్రభాతవార్త*</u>




చెల్పూర్ ఎంజీఎం పాఠశాలలో మంగళవారం హస్తకళ నైపుణ్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయ చేతివృత్తులు హస్తకళ నైపుణ్యం విద్యార్థుల్లో పెంపొందించే దిశగా సృజనాత్మక వైఖరిని కలగజేయడానికి ఎం.జి.యం హైస్కూల్ ప్రీ ప్రైమరీ విద్యార్థుల చేత వివిధ కళారూప ఖండాలు తయారు చేయించి ప్రస్తుత సమాజంలో వాటి ఆవశ్యకతను తెలియజేస్తూ అందుకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పెట్టుబడి సహాయాలు వివిధ అంశాల పట్ల అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గ్యాదంగి సతీష్ మాట్లాడుతూ చేతివృత్తులు కులవృత్తులు మన దేశంలో అనాది నుండి ఎంతో జీవనోపాధి కల్పిస్తున్నాయని. ఇటీవల కాలంలో చేతివృత్తుల చేతులు విరిగినాయెూ నా పల్లెల్లోనా అని ఓ సినిగేయ రచయిత మాయమవుతున్న ఇటువంటి కళానైపుణ్యాల గురించి ఆవేదన వ్యక్తం చేయడం వెనుక వాస్తవ పరిస్థితులు ఉన్నాయని అందుకోసం రేపటి సమాజానికి ఇటువంటి కార్యక్రమాలు నాంది పలుకుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గ్యాదంగి తిరుపతి, గ్యాదంగి రమాదేవి, సిలువేరు శ్రీనివాస్, ప్రిన్సిపల్ మధుకర్ ప్రీ ప్రైమరీ టీచర్ల తో పాటు మిగతా ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## సిపిఎం.ఎల్ న్యూడెమోక్రసి రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలి

<u>*మరిపెడ,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:*</u>



సిపిఎంఎల్ న్యూడెమోక్రసి రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఏ.సాయన్న పిలుపునిచ్చారు. మంగళవారం సంబందిత వాల్‌పోస్టర్‌లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇద్దరూ ఇద్దరేనని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామిలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైయ్యారన్నారు. ఎన్నికల హామిలను పూర్తిస్థాయిలో అమలు పరిచేందుకు కార్యకర్తలు అందరూ ఏకమై హామిలను అమలు పరిచే విధంగా పోరాటాలు చేయాలని అన్నారు. పేద బడుగ బలహీన వర్గాల హక్కుల సాధన కోసం తలపెట్టిన రాష్ట్ర సదస్సును విజయవంతం చేయాలని కోరారు. నాయకులు బిక్షపతి, మంగ్య, వెంకన్న, సుందర్, వెంకట్రాం, లక్ష్మణ్, శ్రీను, దస్రు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

<u>*గార్ల, ఫిబ్రవరి4 ప్రభాతవార్త:*</u>

మహిళా హక్కులు, చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల ప్రదానోపాద్యాయులు సిద్దబోయిన జోగయ్య అన్నారు. మంగళవారం స్థానిక పాఠశాలలో వాయిస్ 4గర్ల్స్ ప్రాథమిక హక్కుల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రాథమిక హక్కులు, ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పూర్తి సంపూర్ణ అవగాహన కలిగించేటట్లు విద్యాబోధన జరిగితే సంపూర్ణ విద్యా వికాశం జరుగుతుందన్నారు. మహిళలలో వయస్సు పెరిగే కొద్ది జరిగే మార్పులు వాటిపట్ల అవగాహన అవగాహన విద్యార్థులకు అవసరమని వాయిస్ ఫర్‌గర్ల్స్ ఎన్జీఓస్ ద్వారా అవగాహన కల్పించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో కార్యక్రమం కోఆర్డినేటర్ నవితారెడ్డి, మౌనిక, ఇంధు, పిడి పద్మ, వార్డెన్ రాధిక, ఉపాద్యాయులు గంగావత్ శ్రీనివాస్, తదితరులున్నారు.



## విద్యుత్ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**-విద్యుత్ డిఈ విజయ్**

<u>*గార్ల, ఫిబ్రవరి4 ప్రభాతవార్త:*</u>



రైతులు, విద్యుత్ వినియోగదారులు ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు వహించాలని విద్యుత్ డిఈ విజయ్ సూచించారు. గార్ల విద్యుత్ ఏఈ మహేంద్రబాబు ఆద్వర్యంలో మండల పరిధి పోచారం గ్రామంలో విద్యుత్ వినియోగంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మోటార్లకు ఎర్తింగ్ చేసుకోవాలని, ఆటోస్టాటర్లను తీసివేయడం ఓల్టేజిలో హెచ్చుతగ్గుదల వలన మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోకుండా మోటార్లకు కెపాసిటర్లను బిగించుకోవాలని రైతులకు సూచించారు. ఇండ్లలోని విద్యుత్ పరికరాలు కాలిపోకుండా ఇండ్లల్లో ఎర్గింగ్ చేసుకోవాలని దీనివలన ఆస్తినష్టం సంభవించకుండా కుటుంబాన్ని సంరక్షించుకోవచ్చని ఆయన సూచించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 200యూనిట్ల వరకు విద్యుత్‌ను ఉచితంగా అందిస్తున్నందున ఇంటికి విద్యుత్ మీటర్లు వినియోగించి విద్యుత్ వాడుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో సబ్‌ఇంజనీర్ మధు, లైన్‌ఇన్‌స్పెక్టర్ నర్సయ్య, లైన్‌మెన్‌లు సమద్, సతీష్, సుధాకర్, విద్యుత్ సిబ్బంది, రైతులు, విద్యుత్ వినియోగదారులు, తదితరులున్నారు.

## అభిమాన సంఘం ఆద్వర్యంలో క్రీడాకారులకు విడిపి జెర్సీల పంపిణి

<u>*గార్ల, ఫిబ్రవరి4 ప్రభాతవార్త:*</u>

వడ్లమూడి దూర్గప్రసాద్ అభిమాన యువజన సంఘం భూక్య బాబురావు, షేక్ యాకూబ్‌పాష ఆద్వర్యంలో క్రీడాకారులకు జెర్సీలు పంపిణి చేశారు. సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా మండల పరిధి సీతంపేట గ్రామం ప్రీమియర్ లీగ్ జిల్లాస్థాయి టెన్నిస్‌బాల్ టోర్నమెంట్ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టి జిల్లా నాయకులు గుండా వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని అభిమాన సంఘం నాయకులు భూక్య బాబురావు, షేక్ యాకూబ్‌పాష,లతో కలిసి ఆయన చేతుల మీదుగా క్రీడాకారులకు విడిపి జెర్సీలను అందించడం జరిగింది. ఈసందర్భంగా పార్టి జిల్లా నాయకులు వెంకటరెడ్డి మాట్లాడుతు యువత అన్నిరంగాల్లో అభ్యున్నతి సాధించినప్పుడే దేశం అభివృద్ధి సాధించినట్లు, ఎటువంటి చెడు వ్యసనాలకు బానిసకాకుండా యువత సక్రమమైన మార్గంలో నడవాలని కోరారు. క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు శరీరదారుఢ్యం పెంపొందుతుందని, స్నేహాభావం పెరుగుతుందని సూచించారు. అభిమానసంఘం సమాజ సేవలో పాల్గొని నలుగురికి ఆదర్శంగా నిలుస్తున్నందుకు అభినందనీయమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని సేవాకార్యక్రమాలను విజయవంతంగా చేపట్టాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల నాయకులు భూక్య సురేష్‌నాయక్, మాళతో భాస్కర్, ఏసుమల్ల రాజశేఖర్. బోడశ్రీకాంత్, మూడ్ నరేష్, కమిటి నిర్వహకులు, క్రీడాకారులు, తదితరులున్నారు.

# కల్వర్టు మిగిలింది... నాలా మాయమైంది !

## వన్ ప్లస్ టుకే అనుమతి... I ప్లస్ 5 కు నిర్మాణాలు

( పరకాల ప్రభాత వార్త )

పరకాల పురపాలక సంఘం అక్రమాలకు నిలయంగా మారింది. ఇక్కడ అనుమతి పొందేది ఒక విధంగా నిర్మాణాలు మాత్రం మరో విధంగా జరుగుతుంటాయి ఇక్కడ వన్ ప్లస్ టు మాత్రమే అనుమతి ఉంది. యజమానులు ఏకంగా వన్ ప్లస్ ఫ్యామ్ భవనాలు చేసేస్తున్నారు. ఎవరో ఒకరు ప్రతిపక్ష నాయకుడు ఆరోపిస్తే తూతూ మంత్రంగా నోటీసు జారీ చేసి చేతులు తడిపేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పురపాలక సంఘంలో దామెర చెరువు ఉంది. ఒకప్పుడు దానికింది ఆయకట్టు భూములు సేద్యపు భూములు. వరితో పాటు తోటలు వేసి రైతులు పంటలు పండించేవారు. ఆ పంట భూములకు సాగునీరు అందించడానికి దామెర చెరువుకు అయిదు తూములు ఉండే వాటి ద్వారా పంట భూములకు సాగునీరు చేరేది. కాలక్రమేణా పరకాల జనాభా పెరిగిపోయింది. ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నమై వేర్వేరు కాపురాలు నెలకొల్పుకున్నారు. అద్దెలకు ఇండ్లల్లో ఉండే సొంత జాగా ఖరీదుకొని ఇళ్ళు కట్టుకోవాలని దామెర చెరువు ఆయకట్టు భూములపై కన్నేశారు. ఒక్కొక్కటిగా ఆడ కాలనీలే వెలిశాయి. అంతకుముందు అక్కడ ఆర్టీసీ పరకాలలో డిపో ఏర్పాటు చేయాలని భూమి ఖరీదు చేసింది. దీంతో ఆ పంట భూములు ఇంటి స్థలాలుగా మారిపోయాయి. కాలనీలు విలసిల్లుతున్నాయి. ఈ క్రమంలో శ్రీనివాస కాలనీ, మమతా నగర్, మాదారం కాలనీలు ఏర్పాటు అయ్యాయి. తూము నాలాలు మాయం?! దామెర చెరువు తూముల నాలాలు చెంత ఉన్న భూములు యజమానులు ఆ నాలాలను పునాదులుగా చేసుకుని దర్జాగా కబ్జా చేసి భవంతులు నిర్మించుకున్నారు. గతంలోనే నాలుగు తూముల నాలాలు అక్రమ నిర్మాణాలకు పునాదులు అయినాయని ఆ ప్రాంత వాసులు అంటున్నారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో కబ్జాలు, అక్రమణాలు ఎన్నో జరిగాయనే ఆరోపణలు ఉన్నాయి. అదే హయంలో మత్తడి నాలా మీద నిర్మాణం జరగగా అది వివాదాస్పదంగా మారింది. అలాగే దామెర చెరువు అయిదవ తూము నాలా మీద ఏకంగా రెండస్తుల భవంతి నిర్మాణం జరిగింది. అదే ప్రాంతంలో నాలాకు సంబంధించిన కల్వర్టు నిర్మాణం సాక్షిలా ఉన్నా పురపాలకులు తీసుకున్న చర్యలు శూన్యం ఇదేదో సంధుల్లోనో కాదు. పరకాల హుజురాబాద్ రహదారిలో జరిగిన ఉదంతం. మరికొన్ని చోట్ల డ్రైనేజీలను సైతం పూడ్చివేసి దర్జాగా ఆక్రమించి నిర్మాణం చేసుకున్న పురపాలకులు గానీ, రెవెన్యూ శాఖ ఏ ఒక్కరి మీద చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని ప్రజలు, ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నారు.



## క్యాన్సర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి.

**వ్యాధిని ముందస్తుగా గుర్తిస్తే క్యాన్సర్ నయం చేయవచ్చు.**

**క్యాన్సర్ వ్యాధికి ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్సను అందుబాటులోకి తీసుకురావాలి.**

**క్యాన్సర్ రోగులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెసులుబాటు కల్పించాలి.**

**ఫిజికల్ గా మెంటల్ గా ఫీట్ గా ఉంటే క్యాన్సర్ కారకాలను అధిగమించవచ్చు.**

**వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య..**

ప్రభాతవార్త సుబేదారి:

ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా ప్రతిమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్యాన్సర్ అవగాహన కార్యక్రమానికి సినీనటి గౌతమి గారితో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా.కడియం కావ్యగారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా హనుమకొండ పబ్లిక్ గార్డెన్ వద్ద నుండి కాళోజీ కళాక్షేత్రం వరకు నిర్వహించిన వాక్ ను ఎంపీ డా. కడియం కావ్య గారు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం కాళోజీ కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన వేదికపై ఎంపీ మాట్లాడుతూ...క్యాన్సర్ పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్యగారు అన్నారు. గ్రామీణ స్థాయిలో క్యాన్సర్ అవగాహన కార్యక్రమాలు చేపట్టి, కాన్సర్‌ని తొలిదశలో గుర్తిస్తే నివారించడం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రాణాంతకమైన క్యాన్సర్ నుంచి కాపాడుకోవడానికి ఏకైక మార్గం ఆ వ్యాధి బారిన పడకుండా జాగ్రత్త పడటమేనని ఎంపీ చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో క్యాన్సర్ చికిత్స అందుబాటులోకి వస్తే పేద మధ్యతరగతి వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్యాన్సర్ చికిత్సకు, మందులకు వెసులుబాటు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. మద్యపానం, ధూమపానం, జంక్ ఫుడ్ తదితర వాటికి దూరంగా ఉండాలన్నారు. క్యాన్సర్ బారిన పడినవారు భయపడాల్సిన పనిలేదని, ధైర్యంతో క్యాన్సర్ జయించవచ్చని పేర్కొన్నారు. వరంగల్ జిల్లాలో మొదటిసారిగా క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంపులు నిర్వహిస్తున్న ప్రతిమ ఫౌండేషన్ యాజమాన్యాన్ని ఎంపీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రతిమా ఫౌండేషన్ ఫౌండర్ డా. హరిణి, ప్రతిమ ఇన్స్టిట్యూట్ చైర్మన్ డా. రమేష్, మరియు డైరెక్టర్లు డా. ప్రతీక్, డా.రాహుల్, డా.అవినాష్ ఇతర వైద్యులు తదితరులు పాల్గొన్నారు.







## కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు అమలు చేయక, అసత్యపు ప్రచారం.

**బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ.**

శాయంపేట,ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయలేకనే, బడ్జెట్పై అనేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని శాయంపేట బిజెపి మండల అధ్యక్షుడు నరహరిశెట్టి రామకృష్ణ అన్నారు. బిజెపి పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్ ని హర్షం వ్యక్తం చేస్తూ నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ.. పార్లమెంటులో నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ మధ్యతరగతి ప్రజల రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రూపొందించబడిందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో డ్రీమ్ బడ్జెట్ ఇది వికసిత్ భారతి లక్ష్యాలను సాధించడానికి ఈ దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు ఈ బడ్జెట్ కీలక భూమిక పోషిస్తుందని అన్నారు. వ్యక్తిగత ఆదాయ పన్ను పరిమితిని 12 లక్షల రూపాయలకు పెంచడమే పెద్ద నిర్ణయం, కోటి కుటుంబాలకు లాభం చేకూరుస్తుందని డిస్పోజబుల్ ఇన్కమ్ ను పెంచి మరింత ఖర్చు చేయగల సామర్థ్యాన్ని కల్పిస్తుందని అన్నారు. చిన్న పరిశ్రమలకు మద్దతుగా ఈ బడ్జెట్ ఆర్థిక స్థిరత్వాన్ని ఉపాధిని పెంచేలా కృషి చేస్తుందని అన్నారు. రాష్ట్రాల హక్కులను గౌరవిస్తూ సహకార సమైక్య స్ఫూర్తిని కొనసాగిస్తూ సమగ్ర అభివృద్ధికి మరింత నిధులను కేటాయించడమే కాక అంతిమ లక్ష్యం బడ్జెట్పై ఇలాంటి అవగాహన లేకుండా, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన “ఆరు“ గ్యారెంటీల హామీలను అమలు చేయలేక, చేతగాక ఈ బడ్జెట్ పై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్ర నాయకులు రాయరాకుల మొగిలి మాట్లాడుతూ ఈ బడ్జెట్లో తెలంగాణకు కేటాయించిన నిధులు ఆరోగ్యం, విద్య బలమైన భవిష్యత్తు కోసం బీబీనగర్ ఎయిమ్స్ నిర్మాణం వేగంగా కొనసాగించడానికి సనత్ నగర్ లోని ఈఎస్ఐసి మెడికల్ కళాశాల, ఆసుపత్రి నిర్మాణం కోసం హైదరాబాదులోని కొత్త ఆసుపత్రి నిర్మాణం కోసం, ఐఐటి హైదరాబాద్ అభివృద్ధి కోసం ఉస్మానియా యూనివర్సిటీ, ఎస్సీ హాస్టల్ నిర్మాణానికి ములుగు జిల్లాలోని సమ్మక్క, సారలమ్మ గిరిజన యూనివర్సిటీ కోసం, రామప్ప ఆలయ అభివృద్ధికి 62కోట్లు, భద్రాచలం అభివృద్ధికి 42 కోట్లు, మేడారం జాతరకి 21 కోట్లు నిధులు కేటాయించిందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ కానుగుల నాగరాజ్, విద్యాసాగర్, ఉప్పు రాజు, గడ్డం రమేష్, కొత్తపల్లి శ్రీకాంత్, మంద సురేష్, మోతుకూరి సత్యనారాయణ, కుక్కల మహేష్, బత్తుల రవి, భూత్ అధ్యక్షులు కడారి చంద్రమోళి, బాసాని నవీన్, పున్నం సాంబయ్య, భూతం తిరుపతి, కన్నెబోయిన రమేష్, వంగరి శివ, కోమటి రాజశేఖర్, బాసాని లక్ష్మణ్, మోరే రంజిత్ పాల్గొన్నారు.






## ఆర్ట్స్ కళాశాలలో బడ్జెట్‌పై చర్చ

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :

కేంద్ర ప్రభుత్వం 2025-26 వార్షిక సంవత్సరం బడ్జెట్ ఫిబ్రవరి ఒకటో తేదీన ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్ లో వివిధ రంగాలకు కేటాయింపులపై ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్లో విద్య రంగానికి మరికొంత నిధులు కేటాయించాల్సిన అవసరం ఉండేనని, వ్యవసాయ, పారిశ్రామిక రంగాలను మరింత ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. వేతన జీవులకు కొత్త ఊరట కలిగించారని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అర్థశాస్త్ర విభాగం అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన బడ్జెట్ సామాన్యులకు పెద్ద ఊరటగా ఏమీ లేదన్నారు. ఉద్యోగ రంగాలకు కేటాయింపులు లేకపోవడం బాధాకరమని ఆయన అన్నారు. డాక్టర్ శేషు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సమన్వయంతో పని చేస్తేనే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందని అయితే తెలంగాణ రాష్ట్రానికి నిధుల కేటాయింపులు లేకపోవడం విచారకరమన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రమేష్, లక్ష్మీనారాయణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## లెర్నింగ్ నిరంతరం”

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :

“లెర్నింగ్ నిరంతరం” అని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి అన్నారు, విశ్వవిద్యాలయ కంప్యూటర్ సైన్సు విభాగాధిపతి డాక్టర్ బి. రమ అధ్యక్షతన, విభాగ సెమినార్ హాల్ లో నిర్వహించిన రెండు వారాల ఇంటెన్సివ్ ట్రైనింగ్ ప్రోగ్రాం ఆన్ ఎక్సెల్ టూ పవర్ బి.ఐ. ఫర్ ఎన్.సి.సి. జవాన్” ల శిక్షణ కార్యక్రమ ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని జవాన్ లనుఉద్దేశించి ప్రసంగిచారు. దేశ సైనికులను గౌరవిద్దాం, వారి త్యాగాలను మరువలేమన్నారు. స్కిలింగ్, రీ స్కిల్లింగ్ అవసరం అన్నారు. శిక్షణ ద్వారా పనిలో నేర్పు పెరుగు తుందన్నారు. సైనికుల కార్యక్రమమాలలో కంప్యూటర్ టెక్నాలజీ వినియోగం పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జవాన్ లకు సర్టిఫికేట్‌లు ప్రధానం చేసారు. కాంపస్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్, ఎన్.సి.సి .అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్‌రవి సునారే, డాక్టర్ రమ, డాక్టర్ మంజుల, డాక్టర్ రమేష్, డాక్టర్ నీలిమ, డాక్టర్ సలోనిఫాతిమా పాల్గొన్నారు.



# ములుగు బిజెపి లో (సిరి)కొండంత బల(రా)ం

**బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడిగా సిరికొండ బలరాం**
**పార్టీ పటిష్టతే ఆయనకు పట్టం కట్టింది**
**నిబద్ధతకు క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తున్న సిరికొండ**
**బిజెపి కార్యకర్తల్లో ఉత్సాహం నింపుతున్న బలరాం**

ములుగు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త : ములుగు బిజెపిలో ఆయన జిల్లా అధ్యక్ష పదవి చేపట్టినప్పటి నుండి కార్యకర్తలకు కొండంత బలంగా నిలుస్తున్నారు. బిజెపి పార్టీ పటిష్టతకు గతంలో ఎన్నడు లేని విధంగా పనిచేస్తూ అగ్ర నాయకత్వంతో పాటు పార్టీ కార్యకర్తల మన్ననలు పొందుతున్నారు. క్రమశిక్షణకు నిబద్ధతకు మారుపెరుగ నిలుస్తున్న సిరికొండ బలరాం రెండవసారి ములుగు జిల్లా బిజెపి అధ్యక్షుడిగా ఎన్నిక కావడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతాపార్టీ ఎన్నికల సంఘటన పర్వం 2025. లో భాగంగా ములుగు జిల్లా అధ్యక్షులు గా సిరికొండ బలరాం ను ఎన్నిక చేయనైనది.నేను గత 35 సంవత్సరాలుగా భారతీయ జనతాపార్టీ లో క్రియాశీలకంగా,కరుడు కట్టిన కాశాయవాధిగా దేశం కోసం ధర్మం కోసం పార్టీ సిద్దాంతాలను గౌరవిస్తూ పనిచేస్తూఉన్న గతంలో ములుగు,భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షలుగా, ములుగు నియోజకవర్గ కన్వీనర్ గా పనిచేసిన తనను రాష్ట్ర పార్టీ గుర్తించి గత సంవత్సరం క్రితం ములుగు జిల్లా అధ్యక్షులు గా నన్ను రాష్ట్ర పార్టీ నియమించనైనది. పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు ములుగు జిల్లా లో గత పార్లమెంట్ ఎన్నికల్లో



భారతీయ జనతాపార్టీ అభ్యర్థి కి గణనీయంగా వచ్చిన ఓట్లు 20000 సాధించి , భారతీయ జనతాపార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం లో బాగంగా ములుగు జిల్లా లో నిర్దేశించిన లక్ష్యానికి మించి 25000 సాధారణ సభ్యత్వాలు సేకరించి తెలంగాణ లో నెంబర్ వన్ జిల్లా ములుగు జిల్లా ను ముందువరుసలో నిలబెట్టి నందున , తాను చేసిన సేవలను గుర్తించి మరొకసారి ములుగు జిల్లా అధ్యక్షులు ఎన్నిక చేసిన రాష్ట్ర బి.జే.పి అధ్యక్షుడు కిషన్ రెడ్డి గారికి, కేంద్ర సహాయ హోంశాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ గారికి, సంఘటన్ మంత్రి చంద్రశేఖర్ జీ గారికి, తెలంగాణ ఇంచార్జ్ సునీల్ బన్సల్ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నన్ను గుర్తించి నా పై నమ్మకం తో ములుగు జిల్లా అధ్యక్షులుగా నియమించడానికి కృషి చేసిన గౌరవనీయులు మాజీ రాజ్యసభ సభ్యుడు గరికపాటి మోహన్ రావు గారికి, జోనల్ ఇంచార్జ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి గారికి, మరియు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి గారికి,సహకరించిన పెద్దలకు ములుగు జిల్లా నాయకులకు, కార్యకర్తలకు,కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరోగ్య సమస్యలపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

**ములుగు డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గోపాలరావు**

**ములుగు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను విస్తృత ప్రచారం గావించి ప్రజలలో ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కల్పించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు "ఆశా డే "సందర్భంగా రాయినిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పనిచేస్తున్న ఆశ కార్యకర్తలను మరియు ఆరోగ్య కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ఆషాడను సందర్శించి ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆశా కార్యకర్తలు ఇంటింటి సందర్శనగపించినప్పుడు ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలలో ఉన్న ఆందోళన అనుమానాలు అనుమానాలను నివృత్తి చేస్తూ ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను ఉపయోగించుకునేటట్లు చేయాలని ఆశా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. జాతీయ మాతా శిశు సంరక్షణ మరియు పోషకాహార కార్యక్రమంలో గర్భిణీ స్త్రీల నమోదు 12 వారాల లోపు చేయించి, గర్భిణీ స్త్రీలకు నాలుగు(4) వైద్య పరీక్షలను చేయించి ప్రభుత్వ ఆసుపత్రులలో నే ప్రసవాలు అయ్యేటట్లు పనిచేయాలని ఆశా కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. జాతీయ టీబి నియంత్రణ కార్యక్రమంలో గాలి ద్వారా మరియు తుంపర్ల ద్వారా క్షయ వ్యాధి ఒకరి నుండి మరొకరికి వ్యాప్తి చెందుతుందని, దాన్ని అరికట్టాలంటే ప్రతి ఆశా కార్యకర్త 10 తెమడ శాంపిల్ పరీక్షలు చేయించి ,వ్యాధిని గుర్తించి, సకాలంలో చికిత్సను అందిస్తే క్షయ



వ్యాధిని నియంత్రించ వచ్చని ఆశా కార్యకర్తలకు డి. ఎం .ఎం. హెచ్. ఓ. డాక్టర్ గోపాలరావు రావు సూచించారు. ఈనెల చివరాంతం వరకు అసంక్రమిక వ్యాధులైన హైపర్ టెన్షన్, మధుమేహము స్క్రీనింగ్ పరీక్షలను 100 చేయాలనీ కార్యకర్తలకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసంక్రమిక వ్యాధుల నియంత్రణాధికారి డాక్టర్. పవన్ కుమార్, రాయిని గూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్. ప్రసాద్, డాక్టర్. నాగ అన్వేష్, డెమో సంపత్ ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు , ఎం సి హెచ్ ప్రోగ్రాం మానిటరింగ్ సూపర్వైజర్ సురేష్ బాబు, అసంక్రమిక వ్యాధుల కోఆర్డినేటర్ భూపాల్ రెడ్డి ,ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాల మిడ్ లెవెల్ హెల్త్ ప్రోవైడర్స్, సూపర్వైజర్స్ దేవేందర్, నిర్మల మేరీ ,దేవమ్మ ,ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# మారేడు గుండ చెరువు కట్ట బ్రీచింగ్ పనులు ప్రారంభం

**చెరువు కట్టకు రెండవ తూము ఏర్పాటు పనులు**
**పనులను పర్యవేక్షిస్తున్న ఐబి అధికారులు**



**ములుగు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** మారేడు గుండా చెరువు కట్ట మరమ్మతు పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ప్రస్తుతం చెరువు కట్టకి ఏర్పడ్డ ఆరు గండ్లలో మత్తడి వైపు ఏర్పడిన గండిని పూడ్చివేసేందుకు కాంట్రాక్టర్ చర్యలు చేపట్టారు. కట్టకి ఏర్పడిన గండిని పూడ్చి వేసేందుకు గాను సి ఓ టి పనులు చేపట్టి మట్టిని నింపుతూ నీళ్లు పోసి పవర్ రోడ్డు రోలర్ తో రోలింగ్ చేపడుతున్నారు. గత రెండేళ్ల క్రితం కురిసిన అతి భారీ వర్షాల కారణంగా చెరువు కట్ట కు ఆరు చోట్ల గండ్లు పడగా వరద నీటి కారణంగా రైతులు తమ పంటలను నష్టపోయారు. రైతుల విజ్ఞప్తి మేరకు మంత్రి సీతక్క కట్ట మరమ్మతు కు గాను రూపాయలు 2 కోట్ల 83 లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగింది. గత 15 రోజుల క్రితం పంచాయతీ



రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క పనులను ప్రారంభించారు. అప్పటినుండి అధికారుల పర్యవేక్షణలో కాంట్రాక్టర్ పనులను చేపడు తున్నారు. మొదట చెరువు కట్టపైన ఉన్న జంగాలి ని క్లియరెన్స్ చేయడం జరిగింది. ప్రస్తుతం మత్తడి వైపు కట్టకు ఏర్పడ్డ గండి పూడ్చివేత పనులకు శ్రీకారం చుట్టారు. మొదట గండి సి ఓ టి పనులు చేపట్టి అందులో నాణ్యత వితమైన మట్టిని నింపుతూ పవర్ రోలర్ తో రోలింగ్ చేస్తున్నారు. కట్టకు మరోసారి ఇలాంటి ప్రమాదం జరగకుండా ఉండేందుకుగాను డి ఈ పాడి రవీందర్ రెడ్డి, ఏఈ జయంతిల పర్యవేక్షణలో కాంట్రాక్టర్ పనులు చేర్పడు తున్నారు. అలాగే చెరువు కట్టకు అదనంగా మరొక తూమును ఏర్పాటు చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. కట్టకు మరోవైపు నా తూము నిర్మాణానికి జెసిబి తో పనులు చేపట్టారు. దానికి అవసరమైన గోదావరి ఇసుకను, కంకర ను కాంట్రాక్టర్ సమ కూర్చుకున్నారు. పనులను వీలైనంత త్వరలో పూర్తి చేసి రైతులకు వచ్చే ఖరీఫ్ నాటికి సాగునీరు అందించేందుకు కృషి చేస్తామని నీటిపారుదల శాఖ అధికారులు స్పష్టం చేశారు.




## మాజీ ముఖ్యమంత్రి, కేసిఆర్ కు కృతజ్ఞతలు తెలిపిన మాజీ మంత్రి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

**ములుగు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త :** గిరిజన మహిళను గుర్తించి శాసన మండలి బిఆర్ఎస్ పార్టీ విప్ గా అత్యున్నత పదవిని అందించి నందుకు తెలంగాణ రాష్ట్ర సాధకులు మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గారికి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారికి, పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.నాపై ఉంచిన బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వహిస్తానని, ప్రజా వ్యతిరేక పాలనపై పోరాటం చేస్తూనే ఉంటానని మాజీమంత్రి ఎమ్మెల్సీ శ్రీమతి సత్యవతి రాథోడ్ గారు అన్నారు.



## సీడీపీవో ఆత్మహత్యాయత్నం

**కలెక్టర్ సస్పెన్షన్ లెటర్ తో మనస్తాపం..**



**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం),ప్రభాతవార్త** వెంకటాపురం సీడీపీవో ఆత్మహత్యాయత్నం రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపింది.ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ సోమవారం సిడిపిఓ ధనలక్ష్మి ని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీనితో మనస్తాపానికి గురైన సిడి పి ఓ తను ఉంటున్న రూమ్ లో కత్తితో చెయ్యి కోసుకొని ఆత్మ హత్యయత్నం చేసుకున్నట్టు తెలుస్తోంది. రూమ్ లో పడి పోయి ఉన్న సిడి పి ఓ ని స్థానిక ప్రభుత్వ దావఖానా లో చేర్చి వైద్యం అందించారు. గత కొంతకాలంగా సిడి పి ఓ ధనలక్ష్మి కి మిగతా సూపర్వైజర్ లకు మధ్య అంతర్గత గొడవలు ఉన్నట్టు తెలుస్తోంది. కావాలనే నన్ను కొంతమంది టార్గెట్ చేసారని మీడియా ముందు వాపోయారు. సీడీపీవో దనలక్ష్మి తెలిపిన వివరాలు ప్రకారం జిల్లా కల్లెక్టర్ దివాకర టి ఎస్ కు డి డబ్ల్యూ ఓ, ఏఐటియుసి యూనియన్ వాళ్ళు తప్పుడు నివేదికలు ఇచ్చినట్లు తెలిపారు. కావాలనే నన్ను సస్పెండ్ చేయించారని ఆవేదన వ్యక్తం చేసారు. తాను ఏ టీచర్ ను వేదించలేదని మీడియా ముందు తెలిపారు. ఉద్దేశపూర్వకంగా కొన్ని అంగన్వాడీ సంఘాలు నన్ను ఇబ్బంది గురి చేశాయని అన్నారు .నాతప్పు ఉంటే క్షమించమని వేడుకోవడం జరిగిందని అన్నారు. నేను గతంలో ఏజెన్సీ లోనే పనిచేసానని ,ఏజెన్సీలో పనిచేయడం ఇష్టం అన్నారు. ప్రస్తుతం సిడి పి ఓ ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉన్నటు వైద్యులు తెలియ జేశారు..

## పండించిన పంటకు గిట్టు బాటు ధర కల్పించాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి తోట మల్లిఖార్జున్**

**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం),ప్రభాతవార్త** )కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పండించిన పంటకు గిట్టు బాటు ధర కల్పించాలని తోట మల్లి ఖార్జున్ డిమాండ్ చేసారు.ములుగులో ఈ నెల 12 న రైతు మహాసభలు జరుగుతాయని ప్రకటనలో పేర్కొన్నారు. వాజేడు, వెంకటాపురం రైతులు తరాలిరావలని పిలుపునిచ్చారు.పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసి సాగు నీరు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు అయన వెంట జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, పాషా, ముత్యాల రాజు , బట్టి సంతోష్ , గార రాంబాబు ,బలుసుపాటి నరసింహారావు, రొడ్డ సాంబశివరావు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అనేది ప్రతీ ఒక్కరి భాధ్యత

**ములుగు జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్**

**వాజేడు ప్రభాత వార్త** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రం లోని రైతు వేదికలో జిల్లా బాలల పరిరక్షణ విభాగము ములుగు ఆధ్వర్యం లో రైతులకు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. జిల్లా బాలల పరిరక్షణ విభాగము సోషల్ వర్కర్ (లీ) రీ. సుమన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి బాలల సంక్షేమ సమితి ఛైర్పర్సన్ శ్రీమతి వసుధ గారు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ బాల కార్మిక వ్యవస్థ ఓ అనాగరిక చర్య అని, మైనర్ పిల్లలను పనిలో పెట్టుకునే వారిని ఉపేక్షించేది లేదు అన్నారు. బాల్యం అనేది ఎంతో అమూల్యమైన దశ అని మనిషి భవిష్యత్తుని నిర్ణయించేది బాల్యమే అని అన్నారు. తన బాల్యం ఎంత చక్కగా సాగితే మనిషి భవిష్యత్తు చాలా గొప్పగా ఉంటుందని అన్నారు. ఈ రోజుల్లో కూడా ఇంకా మైనర్ పిల్లలను పనిలో పెట్టుకోవడం బాధాకరం అన్నారు. 14 సం.ల లోపు పిల్లలు తప్పనిసరిగా బడిలోనే ఉండాలని అన్నారు. మిర్చి తోటల్లో ఎవరైనా బాల కార్మికులు ఉన్నట్లయితే వారిని గుర్తించి వారంతా తిరిగి చదువుకునేలా చూడాలని సూచించారు. బాల కార్మికులను గుర్తించడం, వారిని సంరక్షించడం ఎంత ముఖ్యమో ఆ సమస్య తీవ్రతను తగ్గించడం కూడా అంతే ముఖ్యం అని అన్నారు. ముఖ్యంగా ఛత్తీస్ ఘర్ నుండి వచ్చే వారిలో 18 సం.ల లోపు పిల్లలను పనిలో లేకుండా చూసుకోవాలని అన్నారు. ఒకవేళ వచ్చిన వారిలో 18 సం.ల లోపు పిల్లలు ఉన్నట్లయితే వారిలో కొంత చదువుకున్న వారిని గుర్తించి వారి ద్వారా ఆ మైనర్ పిల్లలు పనిలో ఉండకుండా



ఒకే చోట ఉండి చదువుకునేలా చూస్తే బాగుంటుందని సూచించారు. అలాగే 6 సం.ల లోపు పిల్లల ను స్థానిక అంగన్వాడి కేంద్రం లో చేర్పించాలని సూచించారు. అనంతరం తిలివీ శ్రీమతి వినోద గారు మాట్లాడుతూ మిర్చి తోటల్లో పిల్లలను పని లో పెట్టుకోవడం తీవ్రమైన చర్య అని, అలాగే మేజర్ అయిన కూలీలకు శ్రమకు తగిన వేతనం ఇవ్వక పోవడం కూడా నేరమే అని అన్నారు. తల్లితండ్రులతో పాటుగా పిల్లలు వచ్చినప్పుడు వారికి సురక్షితమైన ప్రాంతం లో ఆశ్రయం ఇవ్వాలని సూచించారు. 14 సం.ల లోపు పిల్లలు ఏ పనిలో ఉన్నా, అలాగే 1518 సం.ల లోపు పిల్లలను ప్రమాదకరమైన పనిలో నియమించినట్లయితే అటువంటి వారు చట్టపరంగా శిక్షార్హులే అన్నారు. అనంతరం జిల్లా బాలల పరిరక్షణ అధికారి రి. ఓంకార్ గారు మాట్లాడుతూ గతం నుండి ఇప్పటి వరకు పోల్చి చూస్తే బాల కార్మికుల శాతం ఈ ప్రాన్ంతలో చాలా వరకు తగ్గిందని, ఈ విషయంలో అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయడం, రైతులు సైతం భాగస్వామ్యం తీసుకోవడం కూడా ఈ తగ్గుదలకు ప్రధాన కారణం అన్నారు. మన దేశానికి రైతు ఎంత ముఖ్యమో, మన దేశ భవిష్యత్తు కు వారసులు అయిన చిన్నారులు కూడా మనకు అంతే ముఖ్యం అని అన్నారు. కావున బాలల హక్కులను గౌరవించడం కాపాడటం ప్రతీ ఒక్కరి భాధ్యత అని అన్నారు. అనంతరం బాల కార్మిక నిషేధం క్రమ బద్ధీకరణ చట్టం 2016 మరియు ఇతర బాలల హక్కుల పై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతులతో మాట్లాడించి బాల కార్మికులను నిరోధించడం లో ఎదురవుతున్న అవరోధాల గూర్చి అడిగితెలుసుకున్నారు. రైతులు మాట్లాడుతూ మిరప తోటల్లోకి ఛత్తీస్ ఘర్ నుండి వచ్చే కార్మికుల సంక్షేమం కోసం అన్ని విధాల చర్యలు తీసుకుంటాము అని, ముఖ్యంగా మైనర్ పిల్లలు ఉన్నట్లయితే వారిని పనిలో కాకుండా ఒక గుడారం దగ్గర ఉంచి ప్రత్యేకంగా ఒక వ్యక్తిని కేటాయించి వారిని చూసుకుంటామని ఎత్తి పరిస్థితుల్లో వారిని పనిలో పెట్టము అని రైతులు తెలపడం జరిగింది. అనంతరం ప్రతీ మిర్చి కోతల సీజన్ ప్రారంభ ముందుగానే రైతులతో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయాలని, మిర్చి కంపెనీల ప్రతినిధులతో కూడా సమావేశం ఏర్పాటు చేసి బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనపై అవసరమైన చర్యలు చేపట్టాలని నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల రైతులు, దీదిశిగీ ప్రొటెక్షన్ ఆఫీసర్ వి. హరికృష్ణ, దీదిశిగీ వాజేడు మండల ఇంచార్జ్ రీ. సుమన్, దిబీలి కోఆర్డినేటర్ నరేష్, సూపర్వైజర్లు సుదర్శన్, గీత, కేస్ వర్కర్ చంటి తదితరులు పాల్గొన్నారు.

# ఏటూరునాగారం వార్త

## పారదర్శకంగా ఓటర్ల జాబితా

**ఎంపీడీవో జి జోహార్ రెడ్డి**



**గోవిందరావుపేట ప్రభాతవార్త** మండలంలోని పారదర్శకంగా ఓటర్ల జాబితా ఉండాలన్న లక్ష్యంతో అన్ని రాజకీయ పార్టీలు సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నట్టు ఎంపీడీవో. జి జవహర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం నాడు అన్ని రాజకీయ పార్టీల నాయకులతో కలిసి ఓటర్ల జాబితా ప్రక్రియపై సమావేశం నిర్వహించామని ఎంపీడీవో అన్నారు. అదేవిధంగా స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 లో భాగంగా గ్రామపంచాయతీల యందు ఓటర్ జాబితాలను ప్రచురించిన దానిపై సలహాలు సూచనలు అభ్యంతరాలు స్వీకరించుటకు ఆల్ రిజిస్టర్డ్ పొలిటికల్ పార్టీస్ అధ్యక్ష కార్యదర్శులతో సమావేశము నిర్వహించామని అన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్, బిజెపి, బిఎస్పి, సిపిఐ, సిపిఎం పార్టీల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ సృజన్ కుమార్, స్టేషన్ హౌస్ ఆఫీసర్ కమలాకర్ , ఇన్చార్జి ఎంపీ ఓ శరత్ బాబు మరియు గ్రామ పంచాయతీల కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి తనీఖి చేసిన. డిప్యూటీ డి యమ్ అండ్ హెచ్ ఓ.

**వాజేడు ప్రభాత వార్త** వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను డిప్యూటీ



డి ఎం హెచ్ ఓ డాక్టర్ కోరం క్రాంతి కుమార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యాధికారులు విధులకు సమయపాలన పాటించాలని ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని తప్పనిసరిగా ఆరోగ్య కేంద్రం లో వైద్య అధికారి అందుబాటులో ఉండాలని సూచించారు. విధుల పట్ల నిర్లక్ష్యం గా ఉండకూడదని వైద్యాధికారులకు వైద్య సిబ్బందికి డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ ఆదేశించారు. వైద్యశాల లో కాన్పు అయినా తల్లి. బిడ్డ వారికి ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు వైద్యశాలలో సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించి మరియు ఆశాడే సమావేశంలో సమావేశమై గ్రామాలలో ఆశా కార్యకర్తలు గ్రామాలలో మధుమేహం, రక్తపోటు ఉన్నవారికి సకాలంలో ఆశా కార్యకర్త ద్వారా మందులు అందజేయాలని తెలియజేశారు. 1 నుండి 19 సంవత్సరాల పిల్లలకు నులుగు పురుగుల కార్యక్రమం లో భాగంగా ముందుగానే గుర్తించి నులిపురుగు నివారణకు కృషి చేయాలని అన్నారు. సిబ్బంది ఆశా కార్యకర్త లు సమన్వయంతో గ్రామాలలో పనిచేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వాజేడు వైద్యాధికారి డాక్టర్ కొమరం మహేందర్, వైద్య సిబ్బంది. కోటిరెడ్డి వెంకటేశ్వరావు. ఖలీల్. వెంకటరమణ. మంగ. రఘు చిన్న వెంకటేశ్వర్లు. శేఖర్. శ్రీనివాసరావు. నాగేంద్ర కుమారి. సత్య నాగవేణి. ఛాయదేవి. లలిత కుమారి రాజేశ్వరి. కన్యాకుమారి. ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

**బిజెపి పార్టీజిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి**

**గోవిందరావుపేట ప్రభాతవార్త** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆర్థిక 202526 కేంద్రం బడ్జెట్ ప్రవేశ పెట్టిన సందర్భంగా పసర గ్రామంలో బూత్ ఇంచార్జ్ వంగాల సోమిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం నాడు భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా ఉపఅధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి విచ్చేసి, నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ మధ్యతరగతి కుటుంబ ప్రయోజనాలకు అనుకూలంగా బడ్జెట్ను ప్రవేశపెట్టింది అని అన్నారు. ఈసారి రూ.47,65,768 కోట్లతో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ను ప్రవేశపెట్టారని, గతంలోని ఆఖరి కాంగ్రెస్ ప్రభుత్వం లోని మన్మోహన్ సింగ్ బడ్జెట్ లో 16 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగిందని ఆయన అన్నారు .కేంద్ర బడ్జెట్లో గొప్ప విషయం ఏమిటంటే సంవత్సరానికి 12 లక్షల ఆదాయం ఉన్నవారికి ఎటువంటి పన్ను లేకుండా చేసిందని అన్నారు. అదేవిధంగా తెలంగాణకు కేటాయింపులు ఓ సారి పరిశీలిస్తే, కేంద్ర పన్నుల్లో వాటా కింద రాష్ట్రానికి రూ.25,639 కోట్లు



రానున్నాయని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (202324)లో పన్నుల వాటా కింద తెలంగాణకు రూ.23,400 కోట్లు కేటాయించారన్నారు. ఈసారి మరో రూ.2,239 కోట్లను పెంచింది. ఇక కేంద్ర ప్రాయోజిత పథకాల కింద రాష్ట్రానికి రూ.19,760.59 కోట్లు రానున్నాయి. సమ్మక్క సారక్క గిరిజన విశ్వవిద్యాలయానికి నిధుల కేటాయింపులు మరియు ప్రసాద్ పథకం ద్వారా రామప్ప ఆలయ అభివృద్ధికి 62 కోట్ల రూపాయలు కేటాయించారని, భద్రాచలం అభివృద్ధికి 42 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, మేడారం జాతరకు 21 కోట్ల రూపాయల కేటాయించడం, హైదరాబాదులో కొమరం భీమ్ గిరిజన మ్యూజియం ఏర్పాటు, నిజాంబాద్ జిల్లాకు జాతీయ పసుపు బోర్డు ఏర్పాటు, ఆయుష్మాన్ భారత్ నిధుల పెంపు, 70 ఏళ్ల పైబడిన వారికి ఆర్థిక స్తోమత సంబంధం లేకుండా వైద్యం, 50వేల పాఠశాలల్లో అటల్ టింకరింగ్ ల్యాబ్స్, హైదరాబాద్ కు ప్రత్యేక నిధులు కేటాయించుకుంటూ, అర్బన్ చాలెంజ్ ఫండ్ కింద పదివేల కోట్ల నిధులు, అమృత్ పథకానికి పదివేల కోట్లు, స్ట్రీట్ వెండర్లకు 30 వేల విలువైన క్రెడిట్ కార్డులు బడ్జెట్ లో నిధులు కేటాయించడం జరిగింది. అయినా కూడా కాంగ్రెస్ పార్టీ బిజెపిపై బురదజల్లే ప్రయత్నం చేస్తూ నిధులు ఏం కేటాయించడం లేదని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ తీరు మార్చుకొని అభివృద్ధిపై దృష్టి పెట్టి, ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీలు ఏవైతే ఉన్నాయో అవన్నీ కూడా ప్రజలకు అందేలా చేయాలని, అంతేగాని నరేంద్ర మోడీ పై మరియు కేంద్ర బిజెపి ప్రభుత్వంపై అవాకులు చివాకులు చేయకుండా బుద్ధిగా నడుచుకోవాలని, కేంద్ర ప్రభుత్వం ఏం చేస్తున్నది అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఏం చేస్తున్నది అనేది ప్రజలు గమనిస్తూనే ఉన్నారని తప్పనిసరిగా స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు ములుగు జిల్లా ఉపాధ్యక్షులు ఏనుగు రవీందర్ రెడ్డి కార్యదర్శి కొత్త సుధాకర్ రెడ్డి మెరుగు సత్యనారాయణ ఏదునూరి రమేష్ ,వి.సోమిరెడ్డి యార్లగడ్డ నాగేశ్వరరావు బైరి గణేష్ గజ్జి కుమార్ ,ఆకుల రవీందర్, అమ్మలింగయ్య, అమ్మ సేనాపతి ,అబ్బో జు రమేష్, సమ్మక్క ఎల్లమ్మ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఏజెన్సీ గిరిజనులకు సిఆర్పిఎఫ్ సేవలు అభినందనీయం

**ప్రభాతవార్త ఏటూర్ నాగారం:** ఏజెన్సీ గిరిజన ప్రజలకు సీఆర్పీఎఫ్ సేవలు అభినందనీయమని ఏ టూర్ నాగారం ఏఎస్పీ శివమ్ ఉపాధ్యాయ అన్నారు. సిఆర్పిఎఫ్ 39 బెటాలియన్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం జనవరి 8 నుండి ఫిబ్రవరి 4 వరకు గ్రామీణ ఏజెన్సీ గిరిజన ప్రజలకు స్కిల్ డెవలప్మెంట్ పై మరియు టైలరింగ్ ,డ్రైవింగ్, వివిధ విభాగాల్లో శిక్షణ తరగతులు నిర్వహించారు. మండల కేంద్రంలో మంగళవారం సి ఆర్ పి ఎఫ్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ సర్టిఫికెట్స్ పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 39 బెటాలియన్ కమాండెంట్ ప్రశాంత్ కుమార్ శ్రీ వాత్సవ మరియు ఏటూరునాగారం ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయులు హాజరై శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్స్ అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఏజెన్సీ గిరిజన ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని శిక్షణ పొందిన వారు వివిధ వృత్తుల్లో స్థిరపడే అవకాశం ఉంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ ద్వితీయ కమాండెంట్ పంచంలా ల్ డిప్యూటీ కమాండెంట్ రజిత ఏటూరునాగారం సిఐ శ్రీనివాస్ ఎస్సై తాజుద్దీన్ సిఆర్పిఎఫ్ సివిల్ సిబ్బంది పాల్గొన్నారు

# ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా అనుసరించాలి

## -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

అన్నిపార్టీలు ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలియచేశారు. మంగళవారం జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా గుర్తింపు పొందిన రాజకీయపార్టీ ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వరంగల్ -ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గ ఎన్నికలషెడ్యూల్‌ను ఎన్నికల సంఘం ప్రకటించిందని, ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్‌ను ఈనెల 3న విడుదల చేయడం జరిగిందన్నారు. ఈమేరకు ఈనెల3 నుంచి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, 11న పరిశీలన, 13లోపు ఉపసంహారణ గడువు ఉంటుందని, 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి3న ఫలితాలు ఉంటాయని వెల్లడించారు. ఈ నేపథ్యంలో అన్ని పార్టీలు ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటించాలని తెలియజేశారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా కొనసాగేందుకు జిల్లా నోడల్ అధికారులను నియమించినట్లు వివరించారు. అలాగే అన్ని పార్టీల ప్రచారాలు, సమావేశాలు, ర్యాలీల నిర్వహణకు సంబంధించి అనుమతులు (ఎన్‌ఓసీ) తప్పనిసరిగా తీసుకోవాలని స్పష్టం చేశారు. అదే విధంగా ప్రచార సమావేశాల్లో ధ్వని నియంత్రణకు సంబంధించిన నియమనిబంధనల ప్రకారం 45డెసిబుల్స్ కంటే ఎక్కువశబ్దం చేయరాదని, హారన్ వంటి స్పీకర్లను ఉపయోగించరాదని, ఆలయాలు, ప్రార్థనా మందిరాలు, మసీదులు, ఆసుపత్రులు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద లౌడ్ స్పీకర్ పరికరాలను వినియోగించరాదని సూచించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా చెల్లింపు వార్తల నివారణకు ప్రత్యేకంగా జిల్లా మీడియా ధృవీకరణ పర్యవేక్షణ కమిటీ (ఎంసీఎంసీ) ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, స్వేచ్ఛగాసాగేందుకు జిల్లా, మండల, గ్రామస్థాయిలో ఎఫ్ఎస్టీ, ఎంసీసీ, స్పెషల్ వీడియో బృందాలను నియమించామని, వీటి పర్యవేక్షణ బాధ్యత సంబంధిత తహాసీల్దార్లదని కలెక్టర్ పేర్కొన్నారు. అన్నిరాజకీయ పార్టీలు ఎన్నికల నిబంధనలను పాటించాలని, ప్రచార సామగ్రి, ఛాయాప్రతులు, సమావేశాలు ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఉండాలన్నారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం 12పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, ప్రస్తుతం 995మంది ఓటర్లుగా నమోదయ్యారని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీకాంత్, సిబ్బంది, వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# లక్షడప్పులు వేలగొంతుల కార్యక్రమ గోడపత్రికలను ఆవిష్కరణ

**రఘునాథపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :**

మండలకేంద్రంలోని స్థానిక బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఎంఎస్పి మండల అధ్యక్షులు సురేందర్ మాదిగ అధ్యక్షతన లక్ష డప్పులు వేల గొంతుల కార్యక్రమ గోడపత్రికలను ఆవిష్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఎస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరిపోతుల సుధాకర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ సుప్రీంకోర్టు ద్వారా సాధించుకున్న ఎస్సీల ఏబిసిడి వర్గీకరణను తెలంగాణ రాష్ట్రంలో తక్షణం అమలు కొరకు మన నాయకుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు లక్షగొంతులు వేల డబ్బుల సంస్కృతిక కార్యక్రమాన్ని హైదరాబాదు నగరం నడిబొడ్డున ఈనెల7తేదీన నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కొరకు మాదిగ పల్లెలు, మాదిగ ఉపకులాలు మనిషికొక డప్పు తీసుకొని వేలాదిగా మన రఘునాథపల్లి మండలం నుంచి తరలివెళ్లి ఆ సాంస్కృతిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా నాయకులు దర్శనాల రవి మాదిగ, ఎంఎస్పి మండల అధికార ప్రతినిధి తాళ్లపల్లి ఎల్లయ్య మాదిగ, బైరపాక నర్సింగరావు మాదిగ, ఐలోని యాదగిరి మాదిగ, కడారి రవి మాదిగ, సాగ శ్రీనివాస్ మాదిగ, కందుకూరి అబ్రహం మాదిగ, మేడ అంజయ్య మాదిగ, శాడ శ్రీనివాస్ మాదిగ, పాలమాకుల అనిల్ మాదిగ పాల్గొన్నారు...



# మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :**

పెండింగ్ బిల్లులు అందని సర్పంచ్‌లు తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమం సందర్భంగా బచ్చన్నపేట మండలంలోని మాజీ సర్పంచ్‌లను మంగళవారం పోలీసులు ముందుస్తుగా అరెస్టు చేశారు. మాజీ సర్పంచ్‌లు వడ్డేపల్లి మల్లారెడ్డి, ముసిని సునీత రాజు గౌడ్, కోనేటి స్వామి, మహమ్మద్ కలిలాబేగం ఆజాం, పర్వతం మధుప్రసాద్, రాజ నరసయ్యతో పాటు పలువురు మాజీ సర్పంచ్‌లను అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. రాష్ట్ర ప్రభుత్వం మాజీ సర్పంచ్‌లపై కక్షసాధింపు చర్యలకు పాల్పడు తుందంటూ సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు గంగంసతీష్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామపంచాయతీల సర్పంచ్‌లకు రూ.1300కోట్లు చెల్లించకపోవడం దుర్మార్గమైన చర్య అని ఆరోపించారు. గ్రామ పంచాయతీల్లో వీధిదీపాల నిర్వహణ, అంతర్గత మురుగుదొడ్లు, పల్లెప్రకృతి వనం, రైతువేదిక, వైకుంఠధామం, మనఊరు మనబడి, పల్లెప్రగతి, జీపీ భవన నిర్మాణాలు వంటి అభివృద్ధి పనులకు సొంతనిధులు వెచ్చించి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. పెండింగ్ బిల్లులు అందక రాష్ట్రంలోని 12,769మంది మాజీ సర్పంచులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతర సొంతపూచీ కత్తుపై వదిలిపెట్టారు. నర్మెట సిఐ అబ్బయ్య ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్‌లను ముందస్తుగా ఆరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు.




# ఎస్ఎఫ్ఐ నాయకులపై అనుచిత వాఖ్యలు మనుకోవాలి

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :**

ఎస్ఎఫ్ఐ నాయకులపై అనుచిత వాఖ్యలు చేస్తే సహించేదిలేదని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దండుగుల మురళికృష్ణ అన్నారు. దేవరుప్పుల మండలకేంద్రములోని బాలయేసూ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ నాయకులపై దుష్ప్రచారం మానుకోవాలని నిరసిస్తూ బచ్చనపేట మండల కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల ప్రిన్సిపాల్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి దండుగుల మురళి కృష్ణ మాట్లాడుతూ బాలయేస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ యాజమాన్యం విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తుందన్నారు. విద్యార్థిసంఘాల నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. దీని విషయంలో జిల్లా కలక్టర్ స్పందించి తగుచర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు అఖిల్, శ్రీధర్, సూర్య, లక్ష్మణ్, ప్రశాంత్, నరసింహులు, విజయ్, అబ్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# కాంపీటేటీవ్ పరీక్షలకోసం వందరోజుల ఉచిత శిక్షణ

**జనగామ టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :**

ఆర్ఆర్బీ, ఎస్ఎస్సీ, బ్యాంకింగ్ రిక్రూట్మెంట్ ఫౌండేషన్ కోర్సు కోసం వంద రోజుల ఉచిత శిక్షణ ఇవ్వనున్న స్టడీ సర్కిల్ డైరెక్టర్ డా.ఎంపీవీ ప్రసాద్ తెలియచేశారని జనగామ జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రవీందర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనగామజిల్లాకు చెందిన అర్హత గల అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా ఈనెల 9వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోగలరని, అయితే తల్లిదండ్రుల ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2లక్షల లోపు ఉండాలన్నారు. ఎంపిక విధానం ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షలో పొందిన మార్కుల ఆధారంగా, అలాగే రిజర్వేషన్ నియమం ప్రకారం ఉంటుందని స్పష్టం చేశారు. అర్హతగల అభ్యర్థులకు ధ్రువపత్రాల పరిశీలన ఈనెల12 నుంచి 14వరకు ఉంటుందని, 15వ తేదీ నుంచి ఉచిత శిక్షణప్రారంభం అవుతుందన్నారు. మరిన్ని వివరాలకు 0870 2571192 / 040 24071178 నెంబర్లను సంప్రదించాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రవీందర్ పేర్కొన్నారు.

# ఈవీఎం గోదాం పరిశీలించిన కలెక్టర్

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**



జిల్లా కలెక్టర్, జిల్లాఎన్నికల అధికారి షేక్ రిజ్వాన్‌బాషా మంగళవారం ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం, జనగామ సమగ్ర జిల్లా కార్యాలయ సముదాయంలో ఉన్న ప్రధాన ఈవీఎం గోదామును పరిశీలించారు. ఈ సందర్భంగా, కలెక్టర్ భద్రతా నమోదు పుస్తకం, సీసీ కెమెరాల పనితీరు, మంటల నియంత్రణ పద్ధతులను పరిశీలించారు. భద్రతా ప్రమాణాలను కట్టుదిట్టంగా అమలు చేయాలని పోలీసు సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జనగామ ఆర్డీవో గోపిరాం, హుస్సేన్ తహసీల్దార్ జనగాం, సహాయ అధికారి కలెక్టర్ కార్యాలయం, అధికారి (సూపరింటెండెంట్) ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి

**బచ్చన్నపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :**

ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు క్లస్టర్ ఇంచార్జిలు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ తాళ్ల సురేష్‌రెడ్డి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్, సోషల్ మీడియా జనగామ పట్టణ కన్వీనర్ తుంగ సతీష్ మంగళవారం బచ్చన్నపేట మండలకేంద్రంలోని సీనియర్ నాయకులు, కార్యకర్తలతో సన్నహాక సమావేశాలు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించాలని కోరారు. రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించేలా ప్రతీఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.



# బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో చేరిన నేతల్లో అంతర్మదనం

**గతం నుండి పార్టీలో ఉన్న నేతలు పట్టించుకోవడం లేదని ఆవేదన**

**ప్రజావ్యతిరేకత, అధికారులకు నేతల వేదింపులు కాంగ్రేస్ కు స్థానిక ఎన్నికల్లో షాక్ ఇవ్వనున్నాయా?**

నడికూడ, ప్రభాతవార్త:

పరకాల నియోజక వర్గంలోని నడికూడ మండలంలో కాంగ్రెస్ నేతల్లో గందరగోల, ఆందోళన పరిస్తితులు నెలకొన్నాయని కాంగ్రెస్ నేతల నుండే ఆరోపనలు వినిపిస్తున్నాయి. గత పార్లమెంట్ అసెంబ్లీ ఎన్నికల ముందు టీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రేస్ పార్టీలో చేరిన నేతలు పూర్వం నుండి కాంగ్రేస్లో ఉన్న నేతల మధ్య సమన్వయం లేకపోవడం, ఆదిపత్య పోరు వలన గ్రూపులుగా విడిపోయి కొందరు నేతలు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నట్టు సమాచారం. క్యాడర్ను సమసన్వయపరిచి స్తానిక సంస్థల ఎన్నికల్లో గెలుస్తామనే ధీమా కల్పించే నాయకులు మండలంలో లేకపోవడంతో క్యాడర్లో అంతర్మదనం మొదలైనట్టు ప్రచారం జరుగుతుంది. గతంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలో నడికూడ మండలంలో గ్రామ, మండల జిల్లా స్థాయి నేతల హవా కొనసాగేది. మారిన పరిస్తితుల్లో కాంగ్రెస్ క్యాడర్ ను అధిష్టానం పట్టించుకోకపోవడం మరోవైపు మండలంలో మూడు గ్రూపులు ఉండడం నేతల్లో ఆందోళన పరిస్థితులు ఉన్నాయనే కాంగ్రెస్ నేతలే చర్చించుకోవడం గమనార్హం. ఎన్నికలకు మందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు కాకపోవడం రుణమాఫీ సక్రమంగా జరగకపోవడం, మూడు సీజన్లు అయినప్పటికీ రైతు బందు డబ్బులు రాకపోవడం, పెన్షలు, ఇందిరమ్మ ఇండ్లు, ఎవరికి మంజూరయితాయో తెలియని పరిస్తితుల్లో ప్రజావ్యతిరేకత ప్రజల్లో రావడం కాంగ్రెస్లో గందరగోళ పరిస్థిలు ఉండడం స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్కు షాక్ ఇవ్వనున్నాయని రాజకీయ పరిశీలకులు అభిప్రాయం వ్యక్తం చేయడం గమనార్హం. ఈ క్రమంలో అధికారులకు సైతం కొందరు నాయకుల వేదింపులు రావడంతో మండల కీలక అధికారి దీర్ఘకాలిక సెలవులో వెళ్లాలని ఆదేశాలతో ఆ అధికారి సెలవుపై వెళ్లడం గమనార్హం.ఇంచార్జ్ గా వచ్చిన మండల అధికారి పట్టించుకోకపోవడం గ్రామ స్థాయి అధికారులు అర్హులను కాదని పైరవికారులు, కాంగ్రెస్ నేతల కనుసన్నల్లో అబ్దిదారుల జాబితాలు తయారుకావడంతో ప్రజాపాలన సందర్భంగా జరిగిన గ్రామసభల్లో ప్రజల నుండి నిరసనలు రావడం గమనార్హం.




# మన అగ్రిటెక్ లో నూతన డ్రోన్ స్ప్రేయర్ ఆవిష్కరణ

**ముఖ్య అతిధులుగా హాజరైన మార్కెట్ గ్రేడ్ సెక్రటరీ నిర్మల,ఇతర ప్రముఖులు**

వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త

సాంకేతిక పరిజ్ఞానాన్నీ అందిపుచ్చుకుని నేటి ఈ మానవ లోకం ఎంతో ముందడుగు వేస్తున్నదని అనుకున్నదే తడవుగా నిమిషాల్లో అనుకున్న పనిని పూర్తి చేసే విధంగా ఆధునికరణ చెందిందంటే అతిశయోక్తి కాదు నేడు వ్యవసాయ రంగంలో సైతం సాంకేతిక పరిజ్ఞానంతో ఒక్కో అడుగు ముందుకు వేస్తున్న తరుణంలో వ్యవసాయ రంగాన్ని మరింత సులభతరం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చే ఆమోదించబడిన ప్రముఖ సంస్థ దక్ష కంపెనీ వారు మన అగ్రిటెక్ అధినేత పాషికంటి రమేష్ నేతృత్వంలో మంగళవారం వరంగల్ ఎనమాముల లోని మన అగ్రిటెక్ లో డ్రోన్ స్ప్రేయర్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎనమాముల మార్కెట్ గ్రేడ్ సెక్రటరీ నిర్మల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ గ్రేడ్ సెక్రటరీ నిర్మల,మార్కెట్ మాజీ డైరెక్టర్ పీన్నింటి వెంకట్ రావు,నూతనకల్ పిఏసిఎస్ చెర్మెన్ జయసుధ ఇతర ప్రముఖులు ముఖ్య అతిధులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి నూతన డ్రోన్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దక్ష కంపెనీ ప్రతినిధులు రైతులకు డ్రోన్ ప్రదర్శన నిర్వహించి పూర్తి అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా మన అగ్రిటెక్ అధినేత పాషికంటి రమేష్ మాట్లాడుతూ... వ్యవసాయంలో రైతులు ఆధునీకరణ దిశగా సాగుతూ ఎన్నో అద్భుతాలను సృష్టించడంలో




మన అగ్రిటెక్ కీలక పాత్ర పోషిస్తుందని అందులో భాగంగా ఈరోజు మన అగ్రిటెక్ లో నూతన డ్రోన్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఆధునిక ఫిచర్స్ తో రైతుల సమయం,ఖర్చు ఆదా చేసుకోవడమే కాకుండా ఇతర రైతులకు స్ప్రే చేయడం ద్వారా అధిక మొత్తంలో సంపాదించవచ్చున్నారు .డ్రోన్ స్ప్రేయర్స్ కావలసిన రైతులు మన అగ్రిటెక్ ను సంప్రదించాలని కోరారు.డ్రోన్ స్ప్రేయర్ ప్రత్యేకతలు:కేంద్ర ప్రభుత్వంచే ఆమోదించబడిన ప్రముఖ దక్ష కంపెనీ వారి డ్రోన్ స్ప్రేయర్ నేడు మన అగ్రిటెక్ లో ఆవిష్కృతమైంది ఈ డ్రోన్ 10లీటర్ల నీటి సామర్థంతో రెండు బ్యాటరీలు అందిస్తున్నారు. బ్యాటరీలను ఒక్కసారి ఛార్జ్ చేస్తే 3ఎకరాలకు వస్తుంది ఒక ఎకరా కేవలం 5 నుండి 7 నిమిషాల వ్యవధిలో పిచికారి చేయడం జరుగుతుంది మరిన్ని వివరాల కోసం ఎనమాముల లోని మన అగ్రిటెక్ స్టోర్ ను సందర్శించి వివరాలు తెలుసుకోవాలని కోరారు.

# డప్పు కళాకారులకు డప్పులు అందజేత

నడికూడ,పిబ్రవరి4, ప్రభాతవార్త:

నడికూడ మండలంలోని డప్పు కళాకారుల సంఘానికి మండల కేంద్రానికి చెందిన బొమ్మ చంద్రమోళి ఆయన కుమారుడు బొమ్మ క్రాంతికుమార్ జ్ఞాపకార్థం 5 డప్పులను ఇవ్వడం జరిగింది. లక్ష డప్పులు వేల గొంతుల ప్రదర్శన కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 7న హైదరాబాద్లో జరిగే కార్యక్రమానికి వెళ్తున్న సందర్భంగా ఈ డప్పులను ఇచ్చినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం మండల



అధ్యక్షుడు దుప్పటి రాజు మాదిగ, ఏమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దుప్పటి ప్రవీణ్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షుడు దుప్పటి సుమన్ మాదిగ వీరితో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు నారగాని కుమాం స్వామి, నారగాని అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నడికూడ మండల అధ్యక్షుడు సంగాల సుమన్.. బొమ్మ చంద్రమోళికి కృతజ్ఞతలు తెలిపారు.

# వీరభద్ర చైర్మన్ ను పలువురు పరామర్శ

భీమదేవరపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:

తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన వీరభద్ర దేవాలయ ఉత్సా కమిటీ చైర్మన్ చంద్రశేఖర్ గుప్తాను పలువురు పరామర్శించారు. మంగళవారం రోజున కొత్తకొండ చైర్మన్ చంద్రశేఖర్ గుప్తా తల్లి మనెమ్మ (95) స్వర్గస్తులు కావడంతో ఎంసీఆర్సీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి,



మృతి దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన అనంతరం మృతి గల కారణాలు తెలుసుకొని పరామర్శించారు. ప్రముఖులపరామర్శ: జిల్లా బిజెపి కార్యదర్శి మాచర్ల కుమార్ గౌడ్, వీరభద్ర ఆలయ ఈవో కిషన్ రావు, ముఖ్య అర్చకులు రాంబాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలుగూరిరాజు ,ఆదరి రవీందర్, మంగ రామచంద్రం, గుడికందుల శంకరయ్య, మాజీ సర్పంచ్ మాడుగుల కొమురయ్య, గుడికందుల రాజయ్య, పత్తిపాక వేణు సిపిఐ నాయకులు ఆదరి శ్రీను, కొంగల రామచంద్ర రెడ్డి, తదితరులు నాయకులు పరామర్శించారు.

# గడ్డి విత్తనాల ఉత్పత్తి పై అవగాహన

భీమదేవరపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:

ముల్కనూర్ డైరీలో గడ్డి విత్తనాల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంగళవారం రోజున మహిళా డైరీ అధ్యక్షరాలు బుర్ర ధనశ్రీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో డాక్టర్ జట్, డాక్టర్ భూపేంద్ర కుమార్, న్యూఢిల్లీ వ్యవసాయ శాస్త్రవేత్తలు ముఖ్యఅతిథి హాజరై గడ్డి విత్తనాల పెంపకం, ఉత్పత్తి, క్షేత్ర ప్రదేశంలో పాల్గొని అవగాహన కార్యక్రమం వ్యవసాయదారులకు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో డైరీ జనరల్ మేనేజర్ మారుపాటి భాస్కర్ రెడ్డి, సునీల్ కుమార్, కీర్తి గా వినోద్ కి డాక్టర్ దీప రైతులు డైలీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు








# కేయూఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్గా ఆచార్య ఈసం నారాయణ

ఎడ్యుకేషన్ కేయూ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయ జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కోఆర్డినేటర్గా ఆచార్య ఈసంనారాయణ ను ఒక సంవత్సర కాలానికి పొడిగిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారి చేశారు. ఆచార్య ఈసం నారాయణను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.

**– కేయూ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శిగా ఆచార్య వై.వెంకయ్య..:**

కాకతీయ విశ్వవిద్యాలయ స్పోర్ట్స్ బోర్డు కార్యదర్శిగా ఆచార్య వై.వెంకయ్యను ఒక సంవత్సర కాలానికి పొడిగిస్తూ రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం ఉత్తర్వులు జారి చేశారు. ఆచార్య వెంకయ్యను పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.



# మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుని ఎన్నిక

భీమదేవరపల్లి ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:

భీమదేవరపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షునిగా కడారి ప్రభాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం రోజున ఎమ్మార్పీఎస్ హుస్నా బాద్ ఇంచార్జ్ మాట్ల వెంకటస్వామి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా ఎన్నికైన ప్రభాస్ కు నియామక పత్రం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐలపాక స్వామి మహేందర్ వెంకటస్వామి ఆశీర్వాదం రాజకుమార్ దిలీప్ రమేష్ రవీందర్ పాల్గొన్నారు



## క్యాన్సర్‌పై పోరాటం అందరి బాధ్యత

*జనగామ టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :*

ప్రపంచ క్యాన్సర్ జిల్లా దినోత్సవాన్ని లీగల్ సర్వీసెస్ అథారిటీ జనగామ వారి అధ్వర్యంలో మంగళవారం జనగామలోని మాత శిశు ఆరోగ్య కేంద్రంలో నిర్వహించారు. ఈసందర్భంగా క్యాన్సర్‌పై అవగాహన పెంచడం, రోగనిర్ధారణ, నివారణ, చికత్సలో పురోగతిపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి. విక్రమ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ క్యాన్సర్ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యాలను, నివారణ మార్గాలను, ఆరోగ్యకర జీవన శైలి అనుసరించడం మంచి ఆహారం, ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం. కాలుష్య పరిసరాలను నివారించడం, కాన్సర్‌రోగులకు మానసిక, ఆర్థిక మరియూ సామాజిక మద్దతు అవసరం అన్నారు. అలాగే వారి కుటుంబసభ్యులు, స్నేహితులు ధైర్యం ఇవ్వాలని తెలియజేశారు. అనంతరం జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ కే. మల్లిఖార్జున్ రావు మాట్లాడుతూ కాన్సర్‌యొక్క ముఖ్యలక్షణాలు అయిన శరీరంలో ఏదయినా భాగంలో గడ్డలు కనిపించటం, శరీర బరువు ఆకస్మికంగా తగ్గడం, అసాధారణ రక్త స్రావం, ఇతర లక్షణాలను వివరించారు. మహిళలలో గర్భాశయకాన్సర్‌లను ప్రత్యేక పరీక్షలను జరిపి గుర్తిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ డి. గోపాల్‌రావు ,మెడికల్ సూపరింటెండెంట్ జీజీహెచ్, మెడికల్ సూపరింటెండెంట్ ఎంసీహెచ్ జనగాం, ప్రోగ్రాం ఆఫీసర్లు, సిబ్బంది, అవుట్ పేషెంట్‌లు, పాల్గొన్నారు.



## అంతరాలు లేని సమాజమే ధ్యేయంగా సీపీఐ ఉద్యమాలు

### - సీపీఐ జాతీయ కార్యవర్గసభ్యులు చాడ వెంకట్‌రెడ్డి

*జనగామ టౌన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :*

దేశ సంపద ప్రజలందరికీ చెందాలని, అంతరాలు లేని సమాజ నిర్మాణానికి సిపిఐ వంద సంవత్సరాలుగా ఈ దేశ ప్రజలకు స్వాతంత్ర ఫలాలు అందాలని సుదీర్ఘ కాలంగా పోరాటాల నిర్వహిస్తున్నదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి అన్నారు. సిపిఐ శత జయంతి ఉత్సవాల సందర్భంగా మంగళవారం జనగామలోని ప్రిస్టన్ గ్రౌండ్ నుండి కామాక్షి ఫంక్షన్ హాల్‌వరకు భారీర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శి మాజీఎమ్మెల్యే సిహెచ్. రాజారెడ్డి అధ్యక్షతన జరిగిన బహిరంగ సభ ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడవెంకట్ రెడ్డి హాజరై మాట్లాడుతూ సిపిఐ సమా సమాజ స్థాపన కోసం అంతరాలు లేని నవసమాజ నిర్మాణం కొరకు 1925 డిసెంబర్ 26న ఉత్తర ప్రదేశ్‌లోని కాన్పూర్ పుట్టిందని, దేశవ్యాప్తంగా దున్నేవానికి భూమి కావాలని భూ పోరాటాలు నడిపి పేదలకు లక్షలాది ఎకరాలు భూమి పంచిందన్నారు. కుల, మత తత్వానికి, మతోన్మాదానికి వ్యతిరేకంగా శాంతి కోసం దేశవ్యాప్తంగా ప్రజలను చైతన్యపరిచిందన్నారు. అదేవిధంగా తెలంగాణ ప్రాంతంలో నైజాం వెట్టిచాకిరి బానిసత్వం వ్యతిరేకంగా దొరల గడీల నుండి 3వేల గ్రామాలను విముక్తి చేసి పదిలక్షల ఎకరాలను పేదలకు పంచి, వేలమంది సీపీఐ నాయకులు కార్యకర్తలు రక్తతర్పణం చేసారన్నారు. జిల్లాలో భారీ పరిశ్రమలు నెలకొల్పాలని, ఇళ్ల స్థలాలు పక్కా ఇల్లు నిర్మించుటకు కృషి చేయాలని, యువత ఉపాధి అవకాశాలు కల్పించాలని, ప్రభుత్వం విద్య వైద్యం అందించాలని, దేవాదుల ప్రాజెక్టు అసంతృప్తిగా మిగిలి ఉన్న దాన్ని పూర్తి చేయుట కు పోరాటాలు చేయాలని ఆయన అన్నారు. అనంతరం సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశంలో చీలిపోయి ఉన్న కమ్యూనిస్టు పార్టీలన్నీ ఐక్యం కావాలని అన్నారు. దేశంలోని మావోయిస్టులు తమ పంథాలు మార్చుకొని ప్రజాస్వామ్య పద్ధతుల్లో పోరాటాలకు కమ్యూనిస్టులతో కలిసి రావాలని కోరారు. కమ్యూనిస్టు పార్టీలన్నీ ఐక్యం అయితే ఎర్రకోటపై ఎర్రజెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యురాలు పాతూరి సుగుణమ్మ జిల్లా సహాయ కార్యదర్శులు ఆకుల శ్రీనివాస్ ఆది సాయన్న చొప్పరి సోమయ్య కాబట్టి యాదగిరి రమేష్, జువారి రమేష్, రావుల సదానందం, బోనగిరి కుమార్ స్వామి, జీడి ఎల్లయ్య, పైసా రాములు, చెల్లూరు మల్లేశం, పాతూరి ప్రశాంత్. నీల కనకయ్య, గుగులోత్ సఖి, చింతకింది అరుణ, మహమ్మద్ యునాస్, సముద్రాల రాజు, మోటే శ్రీశైలం, గుండేటి రాజు, చామకూర యాకూబ్, ములకల లక్ష్మయ్య, మరి కుక్కల సాయిలు, తదితరులు పాల్గొన్నారు



## గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యం

### - పార్టీ మండల యువనాయకుడు బైకాని బాలరాజుయాదవ్

*తరిగొప్పుల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :*

గ్రామాలు, మండలాలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అభివృద్ధి ఆమెడ దూరంలో ఉండేదని కాంగ్రెస్ పార్టీ మండల యువనాయకుడు బైకాని బాలరాజు యాదవ్ అన్నారు. మైనార్టీసెల్ మండల అధ్యక్షుడు ఎండి యాకూబ్, ఉపాధ్యక్షుడు కత్తుల సాయిరెడ్డి అధ్యక్షతన అంకుషాపురంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలరాజు యాదవ్ మాట్లాడుతూ మండలకేంద్రం నుండి అంకుషాపురం వెళ్ళు రోడ్డు ఎన్నోఏళ్లుగా పెద్ద పెద్ద గుంతలతో ప్రమాదకరంగా మారిందని, గత ప్రభుత్వ పాలకులు దీన్ని పట్టించుకున్న పాపాన పోలేదని, తన సొంతఖర్చు, గ్రామశాఖ సమిష్టి కృషితో తాత్కాలికంగా మొరం పోయించినప్పటికీ అది నిలువకపోవడంతో, అటు వాహనదారులకు, విద్యార్థులకు, ఆసుపత్రికి వెళ్లే వారికి, సమయానికి బస్సులురాక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మరమ్మత్తు చర్యలు చేపట్టాలని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి ద్వారా, డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి దృష్టికి తీసుకు వెళ్లిన వెంటనే స్పందించి రోడ్డు మరమ్మత్తు చర్యలు చేపట్టినందుకుగాను కృతజ్ఞతలు తెలుపుతూ, ప్రతిపక్షాలు నివ్వెర పోయేలా అభివృద్ధికై పాటుపడుతున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో గ్రామఅధ్యక్షుడు యాదయ్య, ఉపాధ్యక్షుడు విద్యాసాగర్, కొయ్యడ శ్రీనివాస్, మల్లేష్, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, మల్లేష్, కొమురెల్లి, సదానందం, మహేందర్, యాకుబ్, ఐలయ్య, రాజేష్, కిరణ్, అనిల్, మల్లారెడ్డి, శ్రీకాంత్ గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.



## బీజేపీ పార్టీతోనే దేశ ప్రగతి

*నర్మెట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :*

బీజేపీతోనే దేశప్రగతి సాధ్యమని మండలశాఖ అధ్యక్షుడు రంగు మురళి, కన్వీనర్ సుట్టం అనిల్‌కుమార్, జిల్లా కార్యదర్శి ధరావత్ రాజు అన్నారు. ప్రధాని నరేంద్రమోడీ నాయకత్వంలో ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్లో ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్ అన్నివర్గాల ప్రజలకు లబ్ధిచేకూరేలా ఉందని, రూ. 12లక్షల ఆదాయం వారికి పన్ను మినహాయింపుతో ఊరట కలిగిస్తుందన్నారు. విద్యా, వైద్యం, పారిశ్రామిక, పట్టణ, గ్రామీణ రంగాల అభివృద్ధికి యువతకు ఉద్యోగ ఉపాధికల్పనకు బడ్జెట్లో కేటాయింపులు సమస్త స్థానం కల్పించాలని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్న మాటలకు అర్థంలేదన్నారు. రానున్నరోజుల్లో తెలంగాణలో బిజెపిజెండా ఎగరడం ఖాయమని ఆదిశగా ప్రతి కార్యకర్త పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు. ఈసందర్భంగా మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జిల్లా, మండలనాయకులు రాజబోయిన జహంగీర్, చెవుల రాజు, మెతుకు సిద్దులు, శ్రీనివాస్ భైరవని ఆంజనేయులు, వెంకటేష్, నక్క సంపత్, బైక్ అనిల్, రంజిత్, పులి కపిల్, శేఖర్, నారాయణరెడ్డి, నరేష్, సదాచారి తదితరులు పాల్గొన్నారు.

# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## కాంగ్రెస్‌పార్టీతోనే పల్లెల అభివృద్ధి

*నర్మెట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :*

బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్‌పార్టీతోనే పల్లెల అభివృద్ధి సాధ్యమని పార్టీ మండలశాఖ అధ్యక్షుడు



రాజబోయిన లక్ష్మీనారాయణ అన్నారు. నర్మెట మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలకేంద్రంతో పాటు పలుగ్రామాలలో సిసి రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణానికి కోటి నలభై ఐదులక్షల రూపాయలు మంజూరు కావడం సంతోషకరమని తెలిపారు. ఈసందర్భంగా మంత్రి సీతక్క, భువనగిరి ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు బిక్షపతి, నాయకులు బాల్‌సింగ్, రామకృష్ణ, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

*తరిగొప్పుల, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :*

భారతీయ జనతా పార్టీ మండలఅధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు ధన్యవాదాలు తెలుపుతూ, సకలజనుల సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా, గ్రామీణ ఉపాధిహామీ పనులకు, పేదవాడి సొంత ఇంటికల, ప్రధాన మంత్రి ఆవాస్‌యోజన పథకానికి, గ్రామీణ సడక్ యోజనకు పెద్దమొత్తంలో బడ్జెట్ కేటాయించడం అనేది అందరూ గర్వించదగ్గ విషయమని, అదేవిధంగా పేదప్రజలకు మధ్యతరగతి ఉద్యోగులకు వార్షికఆదాయం 12లక్షలలోపు పన్ను మినహాయింపు చాలా ప్రయోజకరమైన బడ్జెట్ అన్నారు. కాంగ్రెస్‌పార్టీ ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైదాన్ని కప్పిపుచ్చుకునే ధోరణిలో రాజకీయ లబ్ధికొరకు బిజెపిపై ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థికశాఖ మంత్రి నిర్మల సీతారామన్‌పై దుష్ప్రచారం చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బండ ప్రసాద్, కిసాన్‌మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ఎడెల్లి రామ్‌నర్సింహారెడ్డి, తలకొక్కుల శ్రీనివాస్, కావటిరాజు, పెద్దబోయిన రాజు యాదవ్, కొన్నె రాజు, జీల సతీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.





## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పర్చాలి

**నర్సంపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే అమలు పరాచాలని సిపిఐఎంఎల్ న్యూడెమాక్రసి డివిజన్ కార్యదర్శి ఎలకంటి రాజేందర్ పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఫిబ్రవరి 20న జరిగే ఛలో హైదరాబాద్ కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యం ఇంటింటి సౌభాగ్యం అంటూ తెలంగాణ రాష్ట్ర ప్రజానికానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన



హామీలు చేసిన వాగ్ధానాలు పద్నాలుగా నెలలు గడుస్తున్న ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నట్లు తయారైందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మినహా మిగిలిన ఐదు గ్యారంటీలలో కొన్ని ఇంకా ప్రారంభమే కాలేదని, తెలంగాణ ప్రజల భవిష్యత్తును బంగారు బాటలో నడిపిస్తామని గొప్పగా చెప్పిన మాటలన్ని ఒక్కొక్కటి పేల పిండివలే గాల్లో కలిసిపోతున్నాయన్నారు. నిరంకుశ పాలనకు స్వస్తి చెప్పి తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు పూర్తి స్థాయిలో ప్రజాస్వామిక పాలన అందిస్తామన్న ప్రజాస్వామిక పాలన మాటలకే పరిమితమైందని కేసిఆర్ పాలనలో దగా పడిన తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టే విధంగా పాలిస్తామని ఊరువాడ చాటింపు చేసిన కాంగ్రెస్ పాలన గత పాలకుల అడుగుజాడల్లో నడుస్తుందన్నారు. 20వ తేదిన హైదరాబాద్‌లో తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యాక్రమాన్ని వేలాదిగా తరళిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యు రాష్ట్ర సహాయ కార్యదర్శి గుర్రం అజయ్, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు బొగి సారంగపాని, డివిజన్ నాయకులు భద్రాజీ, మల్లన్న, గుగులోతు కిషన్, స్వామి, వివైఎల్ జిల్లా నాయకులు రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## బహుజన రాజ్యాధికారం ద్వారా మాత్రమే దోపిడి అసమానతలు పోతాయి

**నర్సంపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

బహుజన రాజ్యాధికారం ద్వారా మాత్రమే దోపిడి అసమానతలు పోతాయని యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గాదగోని రవి అన్నరు. పట్టణంలోని మాదన్నపేట గ్రామంలో యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సమావేశం మట్టయ్య అధ్యక్షతన జరిగింది. తొలుత సమావేశం యంసిపిఐ(యు) ప్రజా ఉద్యోమాల్లో మరణించిన కే.బి.శర్మ గాదగోనిలకు సమావేశంలో రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం గాదగోని రవి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సిపిఎం పార్టీ మహాసభల్లో రాష్ట్ర కార్యదర్శిగా జాన్ వెస్లి ఎన్నిక తెలంగాణ వామపక్ష ఉద్యమాల్లో చాలా కాలం తరువాతా సిపిఎం తీసుకున్న నిర్ణయంను యంసిపిఐ(యు) స్వాగతం పలుకుతుందని, అయితే బహుజన లెఫ్ట్ ఫ్రంట్ లాగా అవకాశ వాద నిర్ణయంగా ఈ నిర్ణయం ఉండకూడదని యంసిపిఐ(యు) సిపిఎం పార్టీ సూచిస్తుందని ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పూనుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేద ప్రజలకు వ్యతిరేకంగా ఉందని కార్పొరేట్ సంపన్న వర్గాల బడ్జెట్ అని ఈ బడ్జెట్‌ను తక్షణమే సవరణ చేసి ఆమోదించాలని ఫిబ్రవరి 8వ తేదిన ఎక్కడికక్కడ నిరసన ఆందోళన కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లెపు ఉపేందరళ్‌రెడ్డి, వనం సుధాకర్, గోనె కుమారస్వామి, కుంభం సుకన్య, వరికుప్పల వెంకన్న, పెద్దారపు రమేష్, యన్‌రెడ్డి హంసారెడ్డి, యస్‌కే. నజీర్, వి.తుకారాంనాయక్, మంద రవి తదితరులు పాల్గొన్నారు.




## క్యాన్సర్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**-నర్సంపేట మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.మోహన్‌దాస్**

**నర్సంపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరికి క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండి దాని నిర్మూలను జీవన విధానంలో మార్పులు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నర్సంపేట మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, అడీషనల్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డా.డి.మోహన్‌దాస్ అన్నారు. మంగళవారం పట్టణం



లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్)లో ప్రపంచ క్యాన్సర్ దినోత్సవంను పురస్కరించుకొని ప్రిన్సిపాల్ ప్రొఫేసర్ మల్లం నవీన్ అధ్యక్షతన జువాలజీ విభాగం ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన డా.మోహన్‌దాస్ మాట్లాడుతూ క్యాన్సర్ రావడానికి గల కారణాలను తెలియజేస్తూ యువత యొక్క మారుతున్న జీవన శైలి మార్పులలో ఆహారపు అలవాట్లు, ధూమపానం గుట్కా, మద్యం, శారీరక శ్రమ లేకపోవడం, కాలుష్యంతో పాటు పంటలో అధిక రసాయనాలు వాడడం వంటి చర్యల వల్ల క్యాన్సర్ బాధితులు అధికం అవుతున్నారని, కావున విద్యార్థులు వాటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. టెక్నాలజీ పెరగడం కారణంగా క్యాన్సర్ యొక్క చికిత్స విధానంలో రేడియాలజీ, కీమోథెరఫి వంటి నూతన పద్దతులు వచ్చి కొంత ఉపశమనాన్ని కలిగించాయని కావున బాధితులు ఎవరు భయపడకూడదని చికిత్సను ధైర్యంగా తీసుకోవాలని తెలిజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ప్రొఫేసర్ మల్లం నవీన్ మాట్లాడుతూ విద్యార్థులు క్యాన్సర్‌పై అప్రమత్తంగా ఉండాలని తోటి వారికి దీని మీద అవగాహన కలిగించాలని మంచి ఆహారపు అలవాట్లను కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామానికి అన్యాయం జరిగితే సహించేది లేదు

**చెన్నారావుపేట, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

ప్రజల నిర్ణయానికి భిన్నంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామానికి అన్యాయం చేయడం తగదని మండలంలోని పాతముగ్ధుంపురం గ్రామ బిఆర్ఎస్ నాయకులు అన్నారు. గతంలో విడిపోయి గ్రామాన్ని తిరిగి చెన్నారావుపేట మండలంలో కలపాలని మాజీ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ఎంతో కృషి చేశాడని అన్నారు. అలాంటిది ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల్లో



గ్రామాన్ని గురిజాల ఎంపిటిసి పరిధిలోకి చేయడం మంచిది కాదన్నారు. ఇలాంటి తప్పుడు నిర్ణయాన్ని అధికారులు మానుకోవాలని తమకు గురిజాల వద్దు చెన్నారావుపేట ముద్దు అని వారు ఐక్యంగా పిలుపునిచ్చారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామస్తులు అభిప్రాయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. లేని పక్షంలో ఆందోళన తప్పదన్నారు. అంతేగాక చెన్నారావుపేట గ్రామంలోని రెండు ఎంపిటిసి స్థానాలు ఏర్పాటు చేసి తమ గ్రామాన్ని అందులోనే కలపాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ మేకల సదయ్య, సుంకరి సాంబయ్య, గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్, బషీర్, పోలెపల్లి రమేష్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు నాంపల్లి మల్లయ్య నాంపల్లి సమ్మయ్య మైదం బాబు సయ్యద్, అంకుస్, సుంకరి సురేష్‌లు అలువాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్‌లను అరెస్టు చేయడం సరికాదు

**దుగ్గొండి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ సమావేశాల దృష్ట్యా మాజీ సర్పంచ్‌లను పోలీసులు అరెస్టు చేయడం సరికాదని మాజీ సర్పంచ్ రేవూరి సురేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మాజీ సర్పంచ్‌లను స్థానిక ఎస్ఐ నీలోజు వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ఓడేటి తిరుపతి, మోడెం విద్యాసాగర్‌లను అరెస్టు చేసి వ్యక్తిగత పూచిపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

**నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట,**

## కేంద్ర బడ్జెట్ పేద మధ్యతరగతి కుటుంబాల కలల బడ్జెట్

**నెక్కొండ, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

2025-26 కేంద్ర బడ్జెట్ పేద మధ్యతరగతి కుటుంబాల కలల బడ్జెట్ అని బిజెపి మండల అధనయక్షులు నాయిని అశోక్ అన్నారు. మంగళవారం వారు 12లక్షల రూపాయల వార్షిక ఆదాయంపై పన్ను రద్దు చేస్తు



ప్రకటించినందుకు బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రాణాప్రతాప్‌రెడ్డి సూచనల మేరకు మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద మన దేశ ప్రధాని నరేంద్రమోడి చిత్రపటానికి పాలాభిషేకం చేసి అనంతరం మాట్లాడుతూ ప్రజలలో కాంగ్రెస్‌పై వచ్చిన వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి కొత్త నాటకానికి తెర లేపిందన్నారు. ఈ దేశాన్ని ఎక్కువ కాలం పాలించింది కాంగ్రెస్ పార్టీ అని ఆ పార్టీ నాయకులకు బడ్జెట్ మీద కనీస అవగాహన లేకుండా మాట్లాడటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల సీనియర్ నాయకులు దామచర్ల రామారావు, శ్రీరంగం శ్రీనివాస్, తాళ్లూరి లక్ష్మయ్య, పింగిలి మోహన్‌రెడినడ, శ్రీరంగం సంపత్, రాంపల్లి రాజగోపాల్, కాసు మల్లి కార్జున్, లావుద్య శ్రీనివాస్, సుదానపు సారయ్య, సూనరతపు శ్రీనివాస్, గుగులోతు నరేష్, బొమ్మనపల్లి జయప్రకాష్, దొనికె అశోక్, వీరస్వామి, బానోతు వెంకన్న, కడియాల సుధీర్, సొల్లేటి రాజు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి

**దుగ్గొండి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరు ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని హెచ్‌ఈవో సాంబయ్య, సిహెచ్‌వో సలోమి అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ప్రపంచ క్యాన్సర్ వ్యాది దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. దూమ పానం పొగాకు, గుట్కా, ప్లాస్టిక్ వాడకంతో క్యాన్సర్ వ్యాది వస్తుందన్నారు. పొగాకుతో నోటి క్యాన్సర్ వస్తుందన్నారు. ఈ వ్యాది రాకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ రహెమాన్, చాణిక్య, ఫార్మసిస్టు విజయలక్ష్మి, స్టాఫ్ నర్సు సబిత, జ్యోతి, సూపర్‌వైజర్ సంధ్యారాణి, ఏఎన్‌ఎంలు ప్రభావతి, సునిత, రజిత, విజయ, కోమల, ఆశాలు పాల్గొన్నారు.



# వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి కాంగ్రెస్ కొత్త నాటకం

*భూపాలపల్లి, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త*

మధ్యతరగతి ప్రజలకు, ఉద్యోగులకు ప్రధాని మోదీ నాయకత్వంలో రూపొందించిన బడ్జెట్ 2025 26 లో ..12 లక్షల రూపాయల వార్షిక ఆదాయం పై పన్ను రద్దు చేస్తూ ప్రకటించినందుకు బిజెపి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బిజెపి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద మనదేశ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. అనంతరం జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషిధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలలో కాంగ్రెస్ పై వచ్చిన వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికి కొత్త నాటకానికి తెర లేపిందని కాంగ్రెస్ పార్టీ ధ్వజం మెత్తారు. ఈదేశాన్ని ఎక్కువ కాలం పాలించింది కాంగ్రెస్ పార్టీ అని ఆ పార్టీ నాయకులు బడ్జెట్ మీద కనీస అవగాహన లేకుండా మాట్లాడి పరువుపోగొట్టుకున్నారు అని ఇన్ని సంవత్సరాల పాలన చేసిన కాంగ్రెస్ పార్టీకి దేశ బడ్జెట్ రాష్ట్రాల వారీగా ఉండదు అనే సోయి లేకపోవడం బాధాకరంగా ఉంది అని దేశ ప్రజల కుటుంబాల సమగ్ర అభివృద్ధి కోసం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పనిచేస్తుంటే కాంగ్రెస్



పార్టీ మాత్రం ఇటలీ కుటుంబం బాగు కోసం పని చేస్తుందని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ 70 ఏండ్లు అధికారంలో చేయలేని పనులు ఈరోజు నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపి ప్రభుత్వం చేస్తుంది అనే అక్కసుతో కాంగ్రెస్ నాయకులు బిజెపి పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు అని,తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కాంగ్రెస్ పార్టీ ఖజన కాలి అయ్యింది అని బయటకి వెళ్తే ప్రజలు భజన చేస్తారు అని తెలిసి ఈరోజు కొత్త వేషంతో రోడ్ల మీదకు వచ్చారు అని,బిఆర్ఎస్ పాలనను ప్రజలు తిరస్కరించి, మళ్లీ వద్దు అనుకొని గతి లేక కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తే,ఒక్క ఏడాదిలోనే కాంగ్రెస్ చేయి ఫ్రాక్చర్ అయింది అని,ఇక రానున్న స్థానిక ఎన్నికల్లో బీజేపీని ఎన్నుకోని బిజెపిని అధికారంలోకి తేవడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు. జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం..... భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషేధర్ రెడ్డి కి నూతన జిల్లా అధ్యక్షుడు అయినా సందర్భంగా ఘనంగా బిజెపి శ్రేణులు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్నం యుగంధర్ ,రాష్ట్ర నాయకులు బట్టు రవి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎరుకల గణపతి , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్ ,ఓబిసి మోర్చా జిల్లా అధ్యక్షులు జగ్గయ్య ,జిల్లా నాయకులు దొంగల రాజేందర్, సామల మధుసూదన్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఊరటి మునేందర్, దాసరి తిరుపతిరెడ్డి , కంబాల రాజన్న, తుమ్మేటి రామ్ రెడ్డి తాటికంటి రవికుమార్, పెండ్యాల రాజు,ఎర్ర రాకేష్ రెడ్డి,కర్వేద మనోహర్ రెడ్డి, మాచనేని రవీందర్ , కోరె సుధాకర్, గోరుకొత్తపల్లి మండల అధ్యక్షులు రాజేందర్ రెడ్డి, కొండాల కొమురయ్య ఘనపూర్ మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు నాయకులు, శివ కృష్ణ మల్లేష్ దేవేందర్, ఆసం సురేష్, దాసారం రమేష్ సుమన్, పొన్న శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జయశంకర్ వార్త

## మందకృష్ణను కలిసిన ఎస్సీ అసోసియేషన్ నాయకులు

*కోల్ బెల్ట్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త*



పద్మ శ్రీ అవార్డ్ గ్రహీత మంద కృష్ణ మాదిగను సింగరేణి ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అసోసియేషన్ కేంద్ర కమిటీ ఉపాధ్యక్షులు భక్తుల వెంకటేశ్వర్లు భూపాలపల్లి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ గడిపే చక్రపాణి మందకృష్ణ మాదిగను పద్మశ్రీ అవార్డు పొందిన సందర్భంగా అభినందనలు తెలిపి సన్మానం చేశారు. ఈ సందర్భంగా మంద కృష్ణ మాట్లాడుతూ 30 సంవత్సరాల తన కల ఫలించిందని ఇంకా ఎన్నో సమస్యలపై పోరాడాలని సూచించారు. సింగరేణి లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారంగా ప్రమోషన్స్ వచ్చే విధంగా చూడాలని సూచించారు. ఏబిసిడి వర్గీకనతో ఎస్సీ మాల మరియు ఉపకులలకు న్యాయం జరుగుతుందని ఏ బి సి డి వర్గీకరణకు నిర్ణయం తీసుకున్న తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ధన్య వాదములు, సుప్రీం కోర్టు ఆదేశాలు పాటించినందుకు ప్రత్యేక ధన్య వాదాలు అని చెప్పడం జరిగిందన్నారు. ఆలాగే తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలు 61 లక్షల 84000 వేల 300 వందల 19 మందికి రిజర్వేషన్ ప్రకారంగా న్యాయం జరుగుతుంది అని మంద కృష్ణ హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

## జిల్లా అధికార ప్రతినిధిగా కిషన్ ప్రసాద్

*భూపాలపల్లి టౌన్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధికార ప్రతినిధిగా పట్టణానికి చెందిన కుచన కిషన్ ప్రసాద్ ను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు ఎలగొండా రాజేంద్రప్రసాద్ మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి పట్టణంలోని సుభాష్ కాలనీ ఆదర్శ పద్మశాలి సంఘం కోశాధికారిగా గత ఎన్ని సంవత్సరాలుగా సేవ చేస్తున్న కూచన కిషన్ ప్రసాద్ సేవలను గుర్తించి జిల్లా అధికార ప్రతినిధిగా నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ అడ్డగట్ల శ్రీధర్, రాష్ట్ర నాయకులు సంఘం శ్రావణ్, జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి ఖ్యాతం అనిల్ కుమార్ పాల్గొన్నారు.

## సింగరేణిలో ప్రత్యేక ఇన్సెంటివ్ స్కీమ్ అమలు

## ఐ ఎన్ టి యు సి చొరవతో అమలు

*కోల్ బెల్ట్, ఫిబ్రవరి 04, ప్రభాతవార్త*



సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ ఐ ఎన్ టి యు సి కేంద్ర కమిటీ సెక్రటరీ జనరల్ బి జనక్ ప్రసాద్ సూచనల మేరకు సింగరేణిలో పనిచేస్తున్న కార్మికులకు ప్రత్యేక ఇన్సెంటివ్ స్కీమును అమలు చేయాలని కోరగా సానుకూలంగా స్పందించి సింగరేణి యాజమాన్యం అమలు చేయడం జరుగుతుందని భూపాలపల్లి ఏరియా బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బి మధుకర్ రెడ్డి మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. అంతేకాకుండా గత నెల 18న భూపాలపల్లి ఏరియాలో సింగరేణి యాజమాన్యం కు ప్రాతినిధ్య సంఘమైన ఐ ఎన్ టి యు సి స్ట్రక్చర్ కమిటీ మెంబర్లు షేక్ హుస్సేన్ బొడ్డు అశోక్ ఆధ్వర్యంలో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో తొమ్మిది అంశాలను ప్రవేశపెట్టగా అందులో ప్రత్యేక ఇన్సెంటివ్ స్కీమును అమలు చేయాలని కోరడం జరిగిందన్నారు. సింగరేణి వ్యాప్తంగా ఐ ఎన్ టి యు సి చేసిన సూచనల మేరకు సింగరేణి యాజమాన్యం నిర్దేశిత లక్ష్యమును సాధించుకోవడంలో భాగంగా ఈ ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి, మార్చి నెలలో కార్మికులకు ప్రత్యేక ఇన్సెంటివ్ స్కీం విధానమును అమలు చేసిందన్నారు. ఈ స్కీమును అమలు చేసిన సింగరేణి యాజమాన్యం కు ఐ ఎన్ టి యు సి భూపాలపల్లి బ్రాంచ్ కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మధుకర్ రెడ్డి ప్రకటించారు.

## ఉమా మహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో గోటి అక్షింతల అంకురార్పణ

*గణపురం ఫిబ్రవరి 04 ప్రభాతవార్త*



మండలంలోని ధర్మారావుపేట ఉమామహేశ్వర సేవ సమితి ఆధ్వర్యంలో వసంత పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని గోటి తలంబ్రాలకు అంకురార్పణ చేశారు. ఆకుల సుభాష్ ముదిరాజ్ అధ్యక్షతన కొన్ని సంవత్సరాలుగా భద్రాచల శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి గోటి అక్షంతల కార్యక్రమం నిర్వహిస్తున్నారు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా వసంత పంచమి పర్వదిన సందర్భంగా శ్రీ ఉమా మహేశ్వర స్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి గోటి అక్షింతల కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో ధర్మ రావు పేట గ్రామస్థులతో పాటు బస్వరాజుపల్లి గ్రామస్థులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. ఆకుల రవీందర్ దూలం శంకర్ ఆకుల దామోదర్ బెనికి రాజు కేశెట్టి ఆదిరెడ్డి సింగం రాజవిరు గందే శ్రీను పనికెల వసంత ఆకుల స్వర్ణలత దూలం శ్రీలత జీడీ స్వర్ణలత దూలం జలజ పనికెల శివ కృష్ణ పొదిల గణపతి కడారి బాబు రత్నం మొగిలి చెరుకు స్వప్న అంబటి లక్ష్మి కుడారి కవిత పల్నాటి రాజక్క మొగిలిచర్ల విజయ గంపల కల్పన లు పాల్గొన్నారు.

## చెరువులో పడి మత్స్యకారుడు మృతి

*రేగొండ, జనవరి 4 ప్రభాతవార్త :*

చెరువులో పడి మత్స్యకారుడు మృతి చెందిన సంఘటన మంగళవారం మండలంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని మడతపల్లి గ్రామానికి చెందిన బోళ్ల మల్లయ్య (60) వృత్తిలో భాగంగా మధ్యాహ్నం చేపలు పట్టడానికి గ్రామ సమీపంలో చెరువు వద్దకు వెళ్లాడు. చేపలు పడుతున్న క్రమంలో చేపల కోసం వేసిన వలలో మల్లయ్య పడి ఊపిరి ఆడక మృతి చెందినట్లు ఎస్సై సందీప్ కుమార్ తెలిపారు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి ఎస్ఐ సందీప్ కుమార్ చేరుకొని దర్యాప్తు చేపట్టారు. కుటుంబ సభ్యుల ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు, కూతురు ఉన్నారు. నిరుపేద మత్స్యకారుడు కుటుంబానికి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని ముదిరాజ్ సంఘం నాయకులు, గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు.

## రెండవ రోజు ఉత్కంఠ గా కొనసాగిన పోలీస్ క్రీడలు పాల్గొన్న జిల్లా జడ్జి, జిల్లా ఎస్పీ

*ప్రభాత వార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో:*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ స్టేడియంలో జరుగుతున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు, పోలీసు క్రీడలు మంగళవారం ఉత్కంఠ గా ఉత్సాహంగా జరిగాయి జ్యుడిషరి వర్సెస్ జెన్కో కు జరిగిన క్రికెట్ మ్యాచ్ లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. నారాయణ బాబు, ఎస్పి శ్రీ కిరణ్ ఖరే ఐపీఎస్ గారు, జెన్కో చీఫ్ ఇంజనీర్ సిహెచ్.ప్రకాశ్, న్యాయ మూర్తులు, జయరాం రెడ్డి, రామ చంద్ర రావు, అఖిల, పాల్గొన్నారు. ముందుగా క్రీడాకారులను పరిచయం చేసుకుని వారిలో ఉత్తేజాన్ని నింపారు. స్నేహభావాన్ని పెంపొందించేలా క్రీడ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఎస్పి స్పష్టం చేశారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

*గణపురం ఫిబ్రవరి 4 ప్రభాతవార్త*

మండలంలోని కొండాపూర్ గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పుట్ట వెంకన్న, మాజీ ఎంపీటీసీ సారయ్య సతీమణి మామిడి సరోజన మంగళవారం మరణించగా వారి కుటుంబ సభ్యులను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి వారి కుటుంబాలను సందర్శించారు. వారి వెంట మండల పార్టీ అధ్యక్షులు మోతే కరుణాకర్ రెడ్డి ,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు ,మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచందర్ రెడ్డి ,మాజీ సర్పంచ్ రామంచ భద్రయ్య, గంధం ఉదకర్, కొత్తపల్లి కుమార్ ,చాడ సర్వేశం,చాడా కృష్ణ స్వామి, మద్దెల అశోక్, బండారి మహేందర్, మామిడి రమణాకర్, అప్పయ్య పల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు ఏలవేణి భద్రయ్య మామిడి శ్రీను గుండ్ల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై సమీక్ష

**-జిల్లా కలెక్టర్ ద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:*
త్వరలో జరుగనున్న ఎమ్మెల్సీ, పంచాయతీ, ఎంపిటిసి ఎన్నికల నిర్వహణపై జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ మంగళవారం కలెక్టరేట్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో 482గ్రామపంచాయతీలు, 4110వార్డుల వారిగా ఓటర్ల జాబితా, సవరణలు, అభ్యంతరాలు, గ్రామపంచాయతీ, వార్డు పోలింగ్ బూత్‌లపై చర్చించినట్లు తెలిపారు. జిల్లాలోని రెండవ ఓటరు సవరణ జాబితా ఓటరు సవరణలపై



మండలస్థాయిలో సమావేశాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని 193ఎంపిటిసిల వివరాలపై చర్చించినట్లు తెలిపారు. ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ప్రభుత్వ నిబందనలకు లోబడి షెడ్యుల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మచారి, జెడ్పిసీఈవో పురుషోత్తం, జిల్లా పంచాయతీ అధికారి హరిప్రసాద్, కాంగ్రెస్ పార్టీ నుండి సురేష్ నాయుడు, బిఆర్ఎస్ నుండి మార్నేని వెంకన్న, సిపిఐ నుండి పెరుగు కుమార్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్‌మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉద్యోగులు పనిచేయాలి

*మహబూబాబాద్,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:*



ప్రభుత్వానికి, ప్రజలకు మద్య వారధిగా ఉద్యోగులు పనిచేయాలని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరు శ్రీనివాసరావు సూచించారు. మంగళవారం సంఘం డైరీని రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నమనేని జగన్ మోహన్‌రావుతో కలసి ఆవిష్కరించారు. అనంతరం సంఘం జిల్లా అధ్యక్షుడు మహ్మద్ రఫి అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను అమలు చేయడంలో చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. మహబూబాబాద్ జిల్లాకేంద్రానికి 13శాతం ఉన్న హెచ్ఆర్ఏను 17శాతానికి పెంచాలన్నారు. పట్టణ సిసిఎకు అలవెన్స్ రూ.700 ప్రకటించాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న డిఏలను తక్షణమే విడుదల చేయాలన్నారు. కాలాతీతమైన పిఆర్‌సిని 51శాతంతో ఫిట్‌మెంట్ ప్రకటించాలన్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న పోస్టులను ప్రమోషన్స్ ద్వారా భర్తీ చేయాలన్నారు. సిపిఎస్‌ను రద్దు చేసి ఓల్డ్ పెన్షన్ స్కీంను అమలు చేయాలన్నారు. ఉద్యోగుల పెండింగ్ బిల్స్‌ను వెంటనే క్లియర్ చేయాలన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన కార్యాలయంలో క్యాడర్‌ను పెంచాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో విడుదల చేసిన జీవో నెంబర్ 142ను సవరించాలన్నారు. జిల్లాలో టీజీవో సభ్యులకు హౌస్ బిల్డింగ్ సొసైటి ద్వారా ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలన్నారు. అనంతరం సంఘం జిల్లా తొలి అధ్యక్షునిగా పనిచేసి బదిలీపై వెళ్లిన హరికొట్ల రవి, కోశాధికారి రాజేష్‌రెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణార్జున రావులను గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్చరల్ సెక్రటరీ రాజేష్‌కుమార్, జిల్లా కార్యదర్శి కొప్పు ప్రసాద్, వేల్పుల శ్రీనివాస్, రాజశేఖర్, శైలజ, శ్రీనివాస్, సత్యనారాయణ, ప్రేమ్‌కుమార్, సిపిఓ, సిఈవో పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాపై అభ్యంతరాలుంటే తెలియజేయాలి

**-ఎంపిడివో కనకదుర్గ**

*మరిపెడ,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:*



ఓటర్ల తుది జాబితాపై అభ్యంతరాలు తెలియజేయాలని మరిపెడ ఎంపిడివో కనకదుర్గ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయ సమావేశ మందిరంలో ఓటర్ల జాబితాపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ నిబందనల మేరకే ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ నియమ నిబందనలను ఎవరు ఉల్లంఘించినా అట్టి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఓటర్ల జాబితాపై ఎలాంటి సందేహాలు ఉన్నా తమకు లిఖితపూర్వకంగా అందజేయాలన్నారు. మండల పంచాయతీ అధికారి ధరావత్ సోంలాల్‌నాయక్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## ఎన్‌పిఏ కేటగిరి లోన్ ఖాతాల కోసం ప్రత్యేక ఓటీఎస్ పథకం

*బయ్యారం,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:*



తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఇటీవల ఎన్‌పిఏ కేటగిరి లోన్ ఖాతాల కోసం ప్రత్యేక ఓటిఎస్ పథకాన్ని తీసుకొచ్చిందని బయ్యారం శాఖ అసిస్టెంట్ మేనేజర్ కిషోర్ మంగళవారం తెలిపారు. ఎన్‌పిఏ లోన్ తీసుకున్న ఖాతాదారులు బాకీలను టీజీబి ప్రత్యేక వన్ టైం సెటిల్‌మెంట్ పథకం 2024-25 ప్రకారం చెల్లించడానికి లోన్ ఖాతాదారులు 281మంది ఉన్నారన్నారు. వన్ టైం సెటిల్‌మెంట్ వల్ల మొత్తం లోన్‌లో 25శాతం చెల్లిస్తేనే బ్యాంకు నుండి రుణ విముక్తి పొందిన వారు అవుతారని అన్నారు. వన్ టైం సెటిల్‌మెంట్‌లో మొత్తం 25శాతం కంటే తక్కువగా కాకుండా ధరకాస్తుతో చెల్లించాలని, డిఫాల్ట్ జరిగితే ఓటిఎస్ రద్దు చేయబడుతుందని లబ్ధిదారుడు మొత్తం భాకి సొమ్మును వడ్డితో సహా చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఖాతాదారులు బ్యాంకును సంప్రదించి ప్రత్యేక ఓటిఎస్ టోకెన్ మొత్తంతో కూడిన ధరఖాస్తును అందజేయాలని సూచించారు.

## అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య విలీన సభను జయప్రదం చేయాలి

*బయ్యారం,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:*



నేడు జరిగే అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర విలీన సభను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి చారి హరీష్ పిలుపు నిచ్చారు. మంగళవారం సంబందిత కరపత్రాలను దొరన్న స్మారక భవన్‌లో ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూమి, భుక్తి, దేశ విముక్తి కోసం సాగిన సాయుధ పోరాటం నుండి నక్సల్బరి శ్రీకాకుళం, గోదావరి ఖనిలోయ ప్రతిఘటన పోరాటాల వరకు ఎన్నో ఉద్యమాల స్ఫూర్తితో 1974లో ఉస్మానియా యూనివర్సిటీలో అరుణోదయ సంస్థ ఆవిర్భవించిందన్నారు. నాటి నుండి నేటి వరకు రాజీలేని పోరాటాలు నిర్వహించిందన్నారు. అలాంటి సంఘం భావస్వారూప్యత అనుసరంగా పలుమార్లు చర్చలు జరిపి ఫిబ్రవరి 5న విలీన సభ నిర్వహిస్తుందని తెలిపారు. ఈ అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య రాష్ట్ర విలీన సభకు ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, కవులు, కళాకారులు, రచయితలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. రాజు, నాగేశ్వరరావు, వీరభద్రం, సురేష్, తేజ, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

*కురవి,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:*
విద్యుత్ ప్రమాదాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ డిఈ విజయ్ అన్నారు. మంగళవారం మండలంలోని లింగ్యతండాలో నిర్వహించిన విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సులో ఆయన పాల్గొని వినియోగదారులకు అవగాహన కల్పించారు. నాణ్యమైన సర్వీస్ వైర్లను ఉపయోగించాలని సూచించారు. రైతులు తమ మోటార్లకు ఎర్త్ బిగించుకొవాలన్నారు. ఆటోమెటిక్ స్టాటర్లను తొలగించి ట్రాన్స్‌ఫార్మర్‌లపై భారాన్ని తగ్గించాలన్నారు. మోటార్లకు కెపాసిటర్లు బిగించుకోవాలన్నారు. ఎఈ శారధ, సబ్ ఇంజనీర్ శ్రీనివాస్, ఎస్ఎల్ఐ సంజీవ, లైన్ ఇన్‌స్పెక్టర్ జంపిరావు, ఎల్.ఎం వెంకటేష్, విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త

**మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల, బయ్యారం**

## అధిక ఫీజు వసూలు చేస్తే కఠిన చర్యలు

*కురవి,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:*



మీ సేవా నిర్వహకులు అధిక ఫీజులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తహశీల్దారు ఉప్పల సునిల్‌కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహశీల్దారు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మీసేవ నిర్వహకులు ఆన్‌లైన్‌లో వైట్‌పేపర్‌లు స్కాన్ చేసి పెడుతున్నారని తద్వారా రెవెన్యూ సిబ్బందికి ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. సర్టిఫికెట్ కోసం వచ్చే అభ్యర్థులకు పూర్తి వివరాలు తెలియజేసి వాటిని మాత్రమే అప్‌లోడ్ చేయాలన్నారు. అధిక డబ్బులు వసూలు చేస్తున్నట్లు పిర్యాదు అందితే మీసేవ ఐడిని రద్దు చేస్తామన్నారు. ఈ సమావేశంలో మీసేవ నిర్వహకులు నాగేందర్, రంజిత్, అమర్‌నాథ్, సంపత్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు

**-డిఈ పెరుమళ్ల విజయ్**

*బయ్యారం,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:*



మండలంలోని సంగ్యతండా గ్రామంలో విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ పెరుమళ్ల విజయ్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యుత్ వినియోగదారుల అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో డిఈ మాట్లాడుతూ విద్యుత్ ప్రమాదాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ప్రతి ఇంట్లో మోటార్ల వద్ద ఎర్తింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. విద్యుత్ పొదుపుకై రైతులు ఆటోమెటిక్ స్టాటర్‌లను తొలగించాలన్నారు. మోటార్లకు కెపాసిటర్లు అమర్చుకోవాలన్నారు. విద్యుత్ వినియోగదారులందరూ మీటరు ద్వారానే విద్యుత్‌ను ఉపయోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ రమేష్, ఏఏఓ రమేష్, ఏఈ సుమన్, విద్యుత్‌శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## క్షయవ్యాది నివారణే ప్రభుత్వ లక్ష్యం

*మరిపెడ,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:*
క్షయవ్యాదిని శాశ్వతంగా నివారించడమే ప్రభుత్వ లక్ష్యమని డాక్టర్ స్వామి అన్నారు. మంగళవారం మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి ఆదేశాల మేరకు క్షయ వ్యాది నిర్ధారణ పరీక్షల శిభిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిభిరంలో 39మంది క్షయవ్యాది అనుమానితుల నుండి పరీక్షల కొరకు తెమడ నమూనాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాది రాకుండా ప్రతి ఒక్కరు తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. ఏ వ్యాదినైనా ప్రథమదశలోనే గుర్తిస్తే త్వరితగతిన తగ్గించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రవికుమార్, సుదర్షన్, అనిత, నర్సయ్య, వీరయ్య, ఫిరోజ్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



# విద్యుత్ కోతలు లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా

**డిఈ మధుసూదన్**

**అధనపు ట్రాన్సుఫార్మర్లకై ఎస్టిమేట్లు**

**విద్యుత్ సిబ్బందికి డ్రస్‌కోడ్,**

**టైల్‌కిట్లు అందచేత**



నెల్లికుదురు,ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

ప్రస్తుత వేసవిలో విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉండపోతున్నందున గృహ విద్యుత్ వినియోగదారులకు ఏలాంటి విద్యుత్ కోతలు లేకుండా,నాణ్యమైన విద్యుత్‌ను అందచేసెందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టి నిరంతర విద్యుత్‌ను అందించనున్నట్లు,విద్యుత్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ ఈడి మధుసూదన్ సూచించారు.మంగళవారం మండల కేంద్రంలోని పంక్షన్‌హాల్‌లో నెల్లికుదురు,మునిగలవీడు సబ్‌స్టేషన్ పరిధిలోని విద్యుత్ అధికారులకు,సిబ్బందికి నెల్లికుదురు విద్యుత్ ఏఈ సింధు అధ్యక్షతన ఏడి చలపతిరావు,ఏఓ రవీందర్,మునిగలవీడు ఏఈ బార్గవిలతో కలిసి వేసవి విద్యుత్ విషయంలో తీసుకోవాల్సి న తక్షణ చర్యలు,చేపట్టాల్సి న పనులపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ...వేసవిలో తండాలు,కాలనీలు,గ్రామాల్లో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుడంతో విద్యుత్ ట్రాన్సుఫార్మర్లు వెడెక్కి అధిక లోడుకు గురై కాలిపోయ్యే పరిస్డితులు పొంచి ఉన్నందున,సమస్యలను గుర్తించిన విద్యుత్ అధికారులు సిఫారస్ మేరకు ప్రభుత్వం ముందుగానే ఏలాంటి సమస్యలు రాకుండా ఉండటానికి అధనపు ట్రాన్స ఫార్మర్లను మంజూరి చేసుందని,వేసవిలో విద్యుత్ అధికారులు వినియోగదారుకు ఏలాంటి విద్యుత్ సమస్యలు రాకుండా చూసుకోవాలని సూచించారు.ఈ క్రమంలో మండల కేంద్రంలో అదనపు ట్రాన్స ఫార్మర్లు 2,రామన్నగూడెంలో 3,బ్రాహ్మణకొత్తపల్లిలో 2,జామ్ల తండాలో 1 ట్రాన్సు ఫార్మర్‌ను బిగించనున్నట్లు తెలిపారు.విద్యుత్ సిబ్బందిని విధుల్లో ప్రత్యేకంగా గుర్తించేందుకు సిఎండి అందచేసిన డ్రస్‌కోడ్‌తో కూడిన డిఈ చేతుల మీదుగా దుస్తులను,విద్యుత్ కిట్‌లను అందచేశారు.ఈ కార్యక్రమంలో లైన్‌మెన్లు,లైన్ ఇన్‌స్పెక్టర్లు,విద్యుత్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాన మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

తొర్రూరు,ఫిబ్రవరి 04,ప్రభాతవార్త



తొర్రూరు పట్టణ కేంద్రంలోని స్థానిక బస్టాండ్ సెంటర్,పాలకేంద్రం వద్ద ప్రధాని నరేంద్రమోడీ,కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామ చిత్రపటాలకు మంగళవారం బిజెపి అర్బన్,రూరల్ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ మాట్లాడుతూ కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను దేశం మొత్తం అర్షిస్తుందని అన్నారు.భారతదేశ అభివృద్ధి కేవలం నరేంద్రమోడీతోనే సాధ్యమవుతుందని తెలిపారు.ఢిల్లీలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలువడం కాయమన్నారు.ఈ కార్యక్రమంలో అర్బన్,రూరల్ మండల అధ్యక్షులు ఫైండ్ల రాజేష్,గట్టు రాంబాబు,జిల్లా కార్యదర్శి కొలుపుల శంకర్,జిల్లా కౌన్సిల్ సభ్యులు పల్లె కుమార్,నాయకులు అలిసేరి రవిబాబు,రంగు రాములు,సురేష్,కొండ యాకన్న,గడల శేఖర్,భరత్,సాయిముఖేష్,చలువాది సత్యనారాయణ, రాజు, విజయ్‌కుమార్,శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## బడితండాల్లో ఉచిత అరోగ్య శిభిరం

నెల్లికుదురు,ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

మండలంలోని బడితండాలో డివిజన్ కేంద్రం తొర్రూరుకు చెందిన నిర్మల సర్జికల్,క్రిటికల్‌కేర్ అస్పత్రి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత అరోగ్య శిభిరం నిర్వహించారు.శిభిరంలో బాగంగా డా.గటిక రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు డా.గొట్టిముక్కుల రష్మితరెడ్డి,డా.బింగి శృతిలపలు జబ్బులకు సంబందించిన రోగులను గుర్తించి వైద్య పరీక్షలతోపాటు ఉచిత మందులను అందచేయగా బారీ సంఖ్యలో రోగులు హాజరైయ్యారు.ఈ కార్యక్రమంలో అస్పత్రి పిఅర్ఓ బత్తిని అనిల్‌గౌడ్,మెనెజ్మెంట్ ముత్తినేని నారాయణ,సిబ్బంది స్టాలిన్,శ్రీకాంత్,ఆఫిజా,ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.



## సమాజంలో దూసుకెళ్తున్న వార్త ధినపత్రిక

తొర్రూరు,ఫిబ్రవరి 04,ప్రభాతవార్త



వార్తల సేకరణలో వార్త దినపత్రిక సమాజంలో ముందుంటుందని బిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడింట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డిలు అన్నారు.మంగళవారం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో వార్త ధినపత్రిక 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న సమస్యల పట్ల వార్తలను సేకరిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్ధడంలో పాత్రికేయుల కృషి మరువలేనిదని కొనయాడారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు లేగల వెంకట్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ గుగులోతు శంకర్,నాయకులు దామోదర్ రెడ్డి,కుమారస్వామి,జర్నలిస్టు మహ్మద్ అమీర్,నెహ్రునాయక్,హరిష్,తదితరులు పాల్గొన్నారు.

## అంకితభావంతో విధులు నిర్వహించాలి

**-సిడిపిఒ ఎల్లమ్మ**

మరిపెడ,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:



అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు సమన్వయంతో విధులు నిర్వహించి అంకితభావంతో ప్రజలకు సేవ చేసి ప్రభుత్వ లక్ష్యాన్ని చేరుకోవాలని మరిపెడ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని ఎం.ఎల్లమ్మ అన్నారు. మంగళవారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కార్యాయంలో అంగన్వాడి టీచర్లకు ప్రీ స్కూల్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడికి వచ్చే ప్రీ స్కూల్ పిల్లలను తమ సొంత పిల్లల్లా చూసుకోవాలని వారి పట్ల నిర్లక్ష్యం తగదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రీ స్కూల్ పిల్లల హాజరుశాతాన్ని పెంచాలన్నారు. సమయ పాలన పాటిస్తూ అర్హులైన గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందించాలని తెలిపారు. గ్రామ ప్రజల నుండి ఎలాంటి పిర్యాదులు వచ్చినా సహించేది లేదని అట్టి వారిపై శాఖపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. సూపర్‌వైజర్లు రాజ్యలక్ష్మి, రాణి, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

**తొర్రూరు వార్త**

## అస్పత్రిలో ప్రసవాలను పెంచాలి : డిఎంఅండ్‌ఎచ్‌ఓ

నెల్లికుదురు,ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



ప్రభుత్వ అస్పత్రుల్లో ప్రసవాల సంఖ్యను పెంచెందుకు కృషిచేయాలని డిఎంఅండ్‌ఎచ్‌ఓ గుండాల మురళిధర్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ అస్పత్రిలో డా.శారధ అధ్యక్షతన నిర్వహించిన అశా డే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడుతూ....మహిళ,శిశు సంక్షేమ కార్యక్రమాలు,వైద్యశాలలో ప్రసూతి కేసులు,చిన్న పిల్లలకు టీకాలు,టిబి,లెప్రసీ,గర్భిణీ స్త్రీలకు సంబందించిన పరీక్షలను 100% పూర్తి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో 2వ డా.రమ్య,సిఎచ్ఓ శాంతమ్మ,ఇంచార్జీ డిపిఎచ్‌ఎన్ఓ మంగమ్మ,పిఎచ్ఎన్ రజిని, సూఫర్‌వైజర్లు, వసంత, షాహిన్,ఎన్ఎంలు,అశాలు పాల్గొన్నారు.

## ప్రజాదరణతో ముందుకు వెళ్తున్న వార్త ధినప్రతిక

తొర్రూరు,ఫిబ్రవరి 04,ప్రభాతవార్త



ప్రజల సమస్యల పట్ల వార్తల రూపంలో సమస్యలను ప్రభుత్వ అధికార దృష్టికి తీసుకెళ్తు సమస్య పరిష్కారానికి వార్త పత్రిక కృషి ఎనలేనిదని తొర్రూరు మార్కెట్ చైర్మన్ హనుమాండ్ల తిరుపతి రెడ్డి అన్నారు.మంగళవారం ఆయన నివాసంలో వార్త దినపత్రిక 2025 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా కొనసాగుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలోకి తీసుకెళ్ళి ప్రజలను చైతన్యం చేయడంలో వార్త పత్రిక ముందుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టు ప్రతినిధులు నాల్ల శ్రీనివాస్,మహ్మద్ అమీర్,మడిపెద్ది కార్తీక్,సైదులు తదితరులు పాలోన్నారు.

## పిఎచ్‌సి ఆకస్మిక తనిఖీ : డిఎంఅండ్‌ఎచ్‌ఓ

ఇనుగుర్తి,ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని ప్రాథమిక అస్పత్రిని జిల్లా వైధ్యాధికారి డా.మురళిధర్ మంగళవారం ఆకస్మింగా తనిఖీ నిర్వహించి పలు రికార్డు లను వరిశీలించడంతోపాటు రోగులకు అందుతున్న వైద్యాన్ని పరిశీలించారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ...ప్రతిరోజు సిబ్బంది అందుబాటులో ఉండి,అస్పత్రికి వచ్చిన ప్రజలకు వైద్యం అందించాలని ఆదేశించారు.అస్పత్రిలో కాన్పుల సంఖ్యను పెంచాలని,వేసివి కాలంలో ఓఅర్ఎస్ ప్యాకేట్లు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిపిఎచ్‌ఎన్ఓ కావేటి మంగమ్మ,ఎచ్‌వి కృష్ణకుమారి,నర్సింగ్ అధికారి హరితలతోపాటు ఏఎన్ఎంలు,అశాలు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వివిధ రంగాల్లో ఉపాధి పొందేందుకు శిక్షణ

కొత్తగూడ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

హైదరాబాద్కు చెందిన వాయిస్ 4 గర్ల్స్ అనే స్వచ్ఛంద సంస్థ ఐ టీ డి ఏ ఏటూరునాగారం పాఠశాలల్లో బాలికల కోసం విద్యా శిబిరాన్ని,మారుమూల ప్రాంతాల్లో నివసించే పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి మరియు ఉన్నత విద్యను అభ్యసించడానికి మరియు వివిధ రంగాలలో ఉపాధి పొందేందుకు అవసరమైన నైపుణ్యాలను సమకూర్చడానికి ఇది స్థాపించబడిందని మంగళవారం గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలు సంపూర్ణ అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తాయి, ఆకడమిక్ మరియు నాన్అకడమిక్ విద్యకు ప్రాధాన్యత ఇస్తాయి. హైదరాబాద్ కు చెందిన వాయిస్ 4 గర్ల్స్ అనే ఎన్ జి ఎస్ ప్రస్తుతం 10 రోజుల హర్ వాయిస్ క్యాంప్ పరివర్ మొదటి దశను నిర్వహిస్తోంది. శిబిరంలో బాలికలు యుక్తవయస్సు, రుతుక్రమ ఆరోగ్యం, ప్రాథమిక హక్కులు మరియు హింస గురించి తెలుసుకుంటారు. సంస్కృతి మరియు సమాజం నిర్దేశించిన బలం, అందం మరియు లింగం యొక్క విలువలను స్వీయపరిశీలించమని వారిని ప్రోత్సహిస్తుంది. వారు సవాళ్లను అధిగమించడం మరియు వివాదాలను పరిష్కరించడం సులభం మార్గాల గురించి ఆలోచించండి. 10 రోజుల కార్యాచరణ ఆధారిత శిబిరం సరదాగా, ఉత్తేజకరమైన కార్యకలాపాలు మరియు కార్యకలాపాలతో నిండిపోయింది, విద్యార్థులు తమ గురించి, వారి శరీరాలు మరియు వారి కోసం ఎదురుచూస్తున్న భవిష్యత్తు గురించి మరింత నమ్మకంగా ఉండటానికి శిబిరంలో నేర్చుకుంటారు. ఈ విద్యా శిబిరాలు 10 రోజుల పాటు 11 ఐ టీ డి ఏ పాఠశాలలో 1350 బాలికలు ప్రస్తుతం ఈ శిబిరానికి హాజరవుతున్నారు. సంవత్సరానికి మూడుసార్లు శిబిరాలను నిర్వహించడం ద్వారా భారతదేశంలోని ప్రభుత్వ మరియు తక్కు వధర ప్రైవేట్ పాఠశాలల్లో అట్టడుగున ఉన్న యుక్తవయస్సు లోని బాలికలకు సాధికారత కల్పించేందుకు వాయిస్ 4 గర్ల్స్ కృషిచేస్తారు. వాయిస్ 4 గర్ల్స్ దృష్టి యుక్తవయస్సు లోని బాలికలకు అవసరమైన జ్ఞానం, జీవిత నైపుణ్యాలు మరియు కమ్యూనికేషన్ నైపుణ్యాలను అందించడం, ఇది వారి భవిష్యత్తును నియంత్రించడానికి మరియు ఆర్థిక అసమానతలు, సామాజిక అన్యాయాలు మరియు లింగ వివక్ష యొక్క హానికరమైన చక్రాన్ని విచ్ఛిన్నం చేయడానికి వారికి శక్తినిస్తుంది. గత దశాబ్దంలో, వాయిస్ 4 గర్ల్స్ భారతదేశంలో 2,70,000 మంది కౌమారదశకు చేరుకుంది.ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, శ్రీమతి అనూషా భరద్వాజ్ ఇలా పేర్కొన్నారు. వాయిస్ 4 గర్ల్స్ యుక్తవయస్సు లోని బాలికలకు ఇంతటి సమాచారాన్ని అందించడం మరియు వారిభవిష్యత్తును చూసుకునేలా చేయడం చాలా ఆనందాన్ని ఇస్తుంది, వాయిస్ యొక్క మూలాలు: కమ్యూనిటీల చీలికలను చేరుకోవడం కొనసాగిస్తున్నందున, దాని ప్రభావం మరియు వయోజన జనం సతిక రంగంలో స్పష్టంగా కనిపిస్తాయి. వాయిస్ పయణం అనేదియుక్తవయసులోని బాలికల కథలు మరియు అనుభవాల సమ్మేళనం, ఇప్పుడు పవంచాన్ని స్వీకరించడానికి సిద్ధంగా ఉంది.10 రోజుల పరివర్ఖ్ శిబిరాన్ని ముగించేందుకు, నాలికలు తాము నేర్చు కున్న వాటిని పదర్శించి, పాల్గొన్నందుకు ధృవీకరణ పత్రాలను అందజేసేవేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, వార్డెన్ భాగ్య, తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలబిషేకం

కొత్తగూడ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

ప్రధాని నరేంద్ర మోడి నేతృత్వంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్ జనరంజకమైన బడ్జెట్ ప్రవేశ పెట్టినందుకు బీజేపీ మండల అధ్యక్షుడు యాదగిరి మురళి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నరేంద్ర మోడి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా నాయకులు గుగులోతు స్వామి నాయక్ మాట్లాడుతూ ఈ బడ్జెట్ సబ్బండవర్గాలను ఆదుకునే బడ్జెట్ అని రైతులకు, యువకులకు, మహిళలకు, ఎంతో ఉపయోగ కారిగా ఉందని కొనియాడారు, అంతే కాకుండా వార్షిక ఆదాయం రూ.2 లక్షల 50 వేల నుండి రూ.12 లక్షల వరకు పెంచడం నిజంగా మధ్యతరగతి ప్రజలకు , వేతనజీవులకు ఎంతో ఊరట కలిగించే అంశం అని అన్నారు, ఇది పూర్తిగా వికసిత్ భారత్ అనగా 2047 లోగా అభివృద్ధి చెందిన దేశం అందులో భాగంగా ఏర్పాటులో భాగంగా వేసిన మొదటి అడుగుగా అభివర్ణించారు.అంతేకాకుండా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ బడ్జెట్ ను విమర్శించడం ఆయన అవగాహన రాహిత్యానికి నిదర్శనం అని అన్నారు. రాష్ట్రాల కొరకు ప్రత్యేకంగా బడ్జెట్ ఉండదని యావత్ దేశానికి సంబంధించిన బడ్జెట్ ఇది అని, అలాగే రాష్ట్ర బడ్జెట్ ప్రవేశ పెట్టినపుడు మీరు జిల్లాలకు వేరు వేరుగా ప్రవేశ పెడుతున్నారా అని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు యాదగిరి మురళి, ప్రధాన కార్యదర్శులు తోటకూరి మధు, బోనాల ప్రవీణ్ చారి, బోడా నవీన్ నాయక్, భిక్షపతి, నర్సయ్య, పెనుక రామన్న, మామిడి యాకాయ్య, రూప్లా నాయక్, తుపాకుల పరుశురాం,రామచందర్, మునిందార్, వొజ్జ రవి తదితరులు పాల్గొన్నారు.



## లడాయిగడ్డలో పశువైద్య శిబిరం

కొత్తగూడ ఫిబ్రవరి 4 ప్రభాత వార్త

మండలం లోని లడాయి గడ్డ గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. మండల పశు వైద్యాధికారి అల్లా.శ్రీకాంత్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడ దూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సీమెన్ అందుబాటులో ఉన్నదన్నారు. దీనిని రైతు సోదరులు ఉపయోగించుకోవాలని కోరారు. పోషక విలువలు పెంచే పశుగ్రాసాలు, మినరల్ మిక్చర్ ను తమ పశువులకు పెట్టాలని సూచించారు,ఈ శిబిరంనకు స్థానిక పశువైద్యాధికారి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.ఈ శిబిరంలో 69 పశువులు రాగా 28 ఎదకు రాని 26 దూడలకు నట్టల నివారణ మందులు 3 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.శిబిరంలో గోపాలమిత్ర సూపర్వైజర్ ఎం డి జహంగీర్, గోపాలమిత్రులు చీనూరి వెంకటేశ్వర్లు, ఏ.భాస్కర్, ఎస్. సతీష్ ,ధరవాత్.శివ, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.



### పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

#### లింగ నిర్ధారణ చేసిన కేవలం అడదూడలు పుట్టే వీర్యాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి : డాక్టర్ శ్రీకాంత్

కొత్తగూడ ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

మండలం లోని లడాయిగడ్డ గ్రామంలో జిల్లా పశు గణాభివృద్ధి సంస్థ మరియు పశుసంవర్ధక శాఖ వారి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్స శిబిరం నిర్వహించారు. మండల పశు వైద్యాధికారి అల్లా.శ్రీకాంత్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేవలం ఆడ దూడలు పుట్టే లింగ నిర్ధారణ చేసిన సెక్స్ సార్టెడ్ సీమెన్ అందుబాటులో ఉన్నదన్నారు. దీనిని రైతు సోదరులు ఉపయోగించుకోవాలని కోరారు. పోషక విలువలు పెంచే పశుగ్రాసాలు, మినరల్ మిక్చర్ ను తమ పశువులకు పెట్టాలని సూచించారు, స్థానిక పశువైద్యాధికారి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.69 పశువులు రాగా 28 ఎదకు రాని 26 దూడలకు నట్టల నివారణ మందులు 3 గర్భకోశ వ్యాధులకు చికిత్సలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.శిబిరంలో గోపాలమిత్ర సూపర్వైజర్ ఎం డి జహంగీర్, గోపాలమిత్రులు చీనూరి వెంకటేశ్వర్లు, ఏ.భాస్కర్, ఎస్. సతీష్ ,ధరవాత్.శివ, గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

# గూడూరు వార్త

## మినీ జాతరకు సిద్ధమవుతున్న చింతలగట్టు

### నేడు మండ మెలుగుడు వేడుక

గూడూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

ఈ సంవత్సరం మినీ జాతర నిర్వహణకు మండలంలోని వట్టెవాగు చింతలగట్టు సమ్మక్క, సారాలమ్మ జాతర ప్రాంగణం సిద్ధమవుతోంది. పెద్ద మేడారంలో జరిగే మినీ జాతర తేదీలకు అనుగుణంగానే ఇక్కడ కూడా ఈనెల 12 నుండి నాలుగు రోజుల పాటు జాతర నిర్వహించేందుకు నిర్వహణ కమిటీ, వడ్డెల కమిటీల ఆధ్వర్యంలో అవసరమైన ఏర్పాట్లకు శ్రీకారం చుట్టింది. గత అనేక సంవత్సరాలుగా గూడూరు-మహబూబాబాద్



పట్టణాల మధ్య జాతీయ రహదారిపై మచ్చర్ల అటవీ ప్రాంతంలోని వట్టెవాగు ఒడ్డున ఈ జాతర నిర్వహిస్తున్నారు. గత సంవత్సరం ఫిబ్రవరి మాసంలో ప్రధాన జాతర నిర్వహణ జరగగా ఈ సంవత్సరం మినీ జాతర నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా జాతర ఏర్పాట్లకు సంకేతంగా ఈనెల 5న జాతర ప్రాంగణంలో మండ మెలుగుడు వండుగ నిర్వహించనున్నారు. జాతర ప్రాంగణాన్ని శుభ్రం చేయడంతో పాటు పొలిమేర భంధన, మామిడి తోరణాలు, అడివిలో లభించే తీరొక్క పూలతో ఆ ప్రాంతమంతా అలంకరించనున్నారు. కాగా ఈనెల 12 నుండి మినీ జాతర ప్రారంభం కానుండగా ఆరోజు గద్దెల వద్ద పూజారులు పసుపు కుంకుమలు మార్చడం, 13న గుడి మెలుగు కార్యక్రమం, 14న భక్తులు గద్దెల దర్శనం, మొక్కులు చెల్లించుకోవడం, ఆ తెల్లవారి 15న కూడా భక్తుల దర్శనం తర్వాత జాతర ముగింపు ఉంటుందని కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు. చింతలగట్టు మినీ జాతర గురించి కరపత్రాలతో ప్రచారం కూడా నిర్వహిస్తున్నారు.

## వట్టిపోయిన వట్టెవాగు

### నీటి కోసం ఎదురుచూపు

కేసముద్రం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

మండలంలోని అర్పనపల్లి సమీపంలోని వట్టెవాగు నీళ్లు లేక వట్టిపోయి రాళ్లు తేలి కనిపిస్తున్నది. నెక్కొండ, కేసముద్రం మండలాల రైతులకు సాగు నీటి పరంగా ఎంతగానో ఉపయోగపడే ఈ వాగు వేసవి కాలం రాకముందే ప్రస్తుతం నీళ్ల కరవును తెచ్చిపెట్టింది. దీంతో ఇటీవల రైతులందరూ తమ పొలాలు నాట్లు వేసిన తర్వాత వాగులో నీరు అడుగంటి పోవడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే శంకర్నాయక్ చొరవతో వేసవి కాలంలో కూడా ఈ వాగు నీళ్లతో నిండుగా ప్రవహించింది. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా వచ్చిన నీటిని ఈ వాగుకు మళ్లించే వారని రైతులు చెపుతున్నారు. వాగు నిండుగా ప్రవహించడం వల్ల తమకు ఎంతో మేలు జరిగేదని అన్నారు. అయితే ఇప్పుడు వట్టెవాగు దుస్థితిని పట్టించుకునే వారు లేకపోవడంతో రెండు వారాలుగా వాగులో నీరు లేకుండా పోయిందని పలువురు అంటున్నారు. రైతుల ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని గత ప్రభుత్వంలో చొరవ చూపిన విధంగా ఈసారి కూడా నాయకులు పట్టించుకొని వట్టెవాగుకు నీటిని మరల్చే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



# కుంబాభిషేకం మహోత్సవాల నిర్వహణపై కలెక్టర్ సమీక్ష

ప్రభాత వార్తా ప్రతినిధి, భూపాలపల్లి, ఫిబ్రవరి 4:

కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం కాళేశ్వరంలో ఈ నెల 7వ తేది 9వ తేదీ వరకు నిర్వహించనున్న కుంభాభి షేకం మహోత్సవాలకు విచ్చేయు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో కుంభాభి షేకం మహోత్సవాలు నిర్వహణపై దేవాదాయ, పంచాయతి రాజ్, విద్యుత్, వైద్య, ఇరిగేషన్, పోలీస్, అగ్నిమాపక, ఆర్టీసీ, సమాచార శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం బస్టాండ్ నుండి గోదావరి నది వరకు మరియు బస్టాండ్ వద్ద గల దేవస్థానం ఆర్చి గేటు నుండి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం ముందుగల ఆర్చ్ గేట్ వరకు మరియు దేవస్థానం బయట ఆవరణ మొత్తం ప్రత్యేక స్వీపర్లను నియమించి ప్రతిరోజు పారి శుద్య కార్యక్రమాలు చేపట్టాకని సూచించారు. కుంభాభిషేకం జరుగు (3) రోజులు ప్రధాన ఘాట్ మరియు విఐపి ఘాట్ వరకు మొత్తం ప్రత్యేక పారిశుద్ధ్య కార్మికులను నియమించి పరిశుభ్రత పనులు చేపట్టాలని ఆదేశించారు. 5వ తేదీ నుండి పారిశుద్ధ్య కార్యక్రమాలు ప్రారంభించాలని తెలిపారు. మహదేవపూర్ నుండి కాళేశ్వరం వరకు రహదారిపై ప్రమాదకరముగా ఉ న్నగుంతలను పూడ్చాలని సూచించారు. 7 నుండి 9 వ తేదీ వరకు 3 రోజులు అత్యవసర వైద్య సేవలు నిమిత్తము అన్ని సదుపాయములతో కూడిన మెడికల్ క్యాంపు పాత దేవస్థానం కార్య నిర్వహణ అధికారి కార్యాలయంలో ముందు ఏర్పాటు చేయాలని తెలిపారు. గోదావరి నది వద్ద మరియు దేవస్థాన ప్రాంగణములో భక్తులకు మంచినీటి వసతికి గాను ఆర్.ఓ. వాటర్ డ్రమ్ముల ద్వారా మంచినీటి సౌకర్యాలు కల్పన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఆలయ వెనుక భాగంలో గల మరుగు దొడ్లను వినియోగం లోకి తేవాలని ఆదేశించారు. పోలీస్ శాఖ 3 రోజులు శాంతి భద్రతల నిర్వహణ మరియు పటిష్ట



బందోబస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. 9వ తేదీ ఉదయం 10.42 గంటలకు కుంభాభిషేకం చేయుటకు పీఠాధిపతులు, వేద పండితులు, విఐపిలు గోపురాల పైకి మరియు ప్రధాన దేవాలయముల పైకి వెళ్లాల్సి ఉన్నదని ఆ సమయంలో రద్దీ తో భక్తులకు ఇబ్బంది కలుగకుండా ప్రత్యేక బందోబస్తు నిర్వహించాలని సూచించారు.



మత్స్య శాఖ ద్వారా గోదావరినది వద్ద 10 మంది గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని స్పష్టంచేశారు. ప్రమాదకరమైన స్థలాలను గుర్తించి ప్రమాద హెచ్చరికల ఎర్ర జెండాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అగ్నిమాపక వాహనము ద్వారా నీటితో ఆలయ 4 గోపురములు శుద్దీకరణ చేయాలన్నారు.. నీటి పారుదల శాఖ గోదావరి నదిలో డేంజర్ జోన్లను గుర్తించి ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. తాత్కాలిక నీటి షవర్లను వృద్ధుల, చిన్న పిల్లల సౌకర్యార్థమై ఏర్పాటు చేయాలని తెలిపారు. స్త్రీలు బట్టలు మార్చుకొనుటకు తాత్కాలిక గదులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆర్టీసీ ద్వారా కుంబాభిషేకం జరుగు 3 రోజులు వివిధ ప్రాంతముల నుండి కాళేశ్వరమునకు ప్రత్యేక ఆర్.టి.సి.బస్సుల సౌకర్యము ఏర్పాటు చేయాలన్నారు. కుంబాభిషేకం జరుగు 3 రోజులు కాళేశ్వరము గ్రామమునకు మరియు దేవాలయమునకు 24 గంటలు నిరాఠంకముగా విద్యుత్ సౌకర్యము కల్పించాలని సూచించారు.

ప్రత్యాన్మయ సరఫరాకు ఏర్పాటు చేయాలని తెలిపారు. సాంస్క ృతిక కార్యక్రమాలు, ప్రవచన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. గోదావరి నదిలో స్నాన ఘట్టాల వద్ద ప్రమాదాలు జరుగకుండా ప్రత్యేక అధికారులను సిబ్బందిని ఏర్పాటు చేసి తగు చర్యలు జాగ్రత్తల చర్యలు చేపట్టాలని ఆదేశించారు. భక్తులకు ప్రమాదాలు జరుగకుండా ఉండుటకు ఇసుక లారీలను నియంత్రణ చేయాలని సూచించారు. దేవాలయాన్ని వైద్యుద్ధీ కరణ లైటింగ్ ఏర్పాటు చేయాలని, పోస్టర్స్ ,కరపత్రములు, ఆహ్వాన పత్రికలు, ఫ్లెక్సీలు ద్వారా ప్రచారం చేయాలని పేర్కొన్నారు. భక్తులకు అన్నదానం మరియు విధులు నిర్వహించే సిబ్బందికి, వాలంటీర్లకు భోజన, వసతి సౌకర్యాలు కల్పించాలని దేవాలయ అధికారులను ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ పరిసర ప్రాంతములలో టెంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. అదనపు అర్చక సిబ్బందిని ఏర్పాటు చేయాలని, పీఠాధిపతులను ఆహ్వానించాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఏ ఎస్పి బోనాల కిషన్, డిపిఓ నారాయణ రావు, విద్యుత్ శాఖ ఎస్ ఏ మల్చూర్ నాయక్, వైద్యాధికారి డా మధు సూధన్, డిపిఆర్ఓ శ్రీనివాస్, అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, పీఆర్ ఈ ఈ వెంకటేశ్వర్లు, తహసీల్దార్ ప్రహద్ రాథోడ్, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం హైదరాబాద్ నుండి దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఏర్పాట్లు ను అడిగి తెలుసుకుని, ప్రిన్సిపల్ సెక్రెటరీ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఉచిత అన్నదానం వద్ద భకుల రద్దీ నియంత్రణకు క్యూ పాటించే విధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# మన అగ్రిటెక్ లో నూతన డ్రోన్ స్ప్రేయర్ ఆవిష్కరణ

## ముఖ్య అతిధులుగా హాజరైన మార్కెట్ గ్రేడ్ సెక్రటరీ నిర్మల, ఇతర ప్రముఖులు

వరంగల్ ప్రతినిధి, ప్రభాత వార్త

సాంకేతిక పరిజ్ఞానాన్నీ అందిపుచ్చుకుని నేటి ఈ మానవ లోకం ఎంతో ముందడుగు వేస్తున్నదని అనుకున్నదే తడవుగా నిమిషాల్లో అనుకున్న పనిని పూర్తి చేసే విధంగా ఆధునికరణ చెందిందంటే అతిశయోక్తి కాదు నేడు వ్యవసాయ రంగంలో సైతం సాంకేతిక పరిజ్ఞానంతో ఒక్కో అడుగు ముందుకు వేస్తున్న తరుణంలో వ్యవసాయ రంగాన్ని మరింత సులభతరం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చే ఆమోదించబడిన ప్రముఖ సంస్థ దక్ష కంపెనీ వారు మన అగ్రిటెక్ అధినేత పాషికంటి రమేష్ నేతృత్వంలో మంగళవారం వరంగల్ ఎనమాముల లోని మన అగ్రిటెక్ లో డ్రోన్ స్ప్రేయర్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎనమాముల మార్కెట్ గ్రేడ్ సెక్రటరీ నిర్మల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మార్కెట్ గ్రేడ్ సెక్రటరీ నిర్మల,మార్కెట్ మాజీ డైరెక్టర్ పిన్నింటి వెంకట్ రావు,నూతనకల్ పిఏసిఎస్ చెర్మెన్ జయసుధ ఇతర ప్రముఖులు ముఖ్య




అతిధులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి నూతన డ్రోన్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దక్ష కంపెనీ ప్రతినిధులు రైతులకు డ్రోన్ ప్రదర్శన నిర్వహించి పూర్తి అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా మన అగ్రిటెక్ అధినేత పాషికంటి రమేష్ మాట్లాడుతూ... వ్యవసాయంలో రైతులు ఆధునీకరణ దిశగా సాగుతూ ఎన్నో అద్భుతాలను సృష్టించడంలో మన అగ్రిటెక్ కీలక పాత్ర పోషిస్తుందని అందులో భాగంగా ఈరోజు మన అగ్రిటెక్ లో నూతన డ్రోన్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఆధునిక ఫీచర్స్ తో రైతుల సమయం,ఖర్చు ఆదా చేసుకోవడమే కాకుండా ఇతర రైతులకు స్ప్రే చేయడం ద్వారా అధిక మొత్తంలో సంపాదించవచ్చున్నారు .డ్రోన్ స్ప్రేయర్స్ కావలసిన రైతులు మన అగ్రిటెక్ ను సంప్రదించాలని కోరారు.డ్రోన్ స్ప్రేయర్ ప్రత్యేకతలు:కేంద్ర ప్రభుత్వంచే ఆమోదించబడిన ప్రముఖ దక్ష కంపెనీ వారి డ్రోన్ స్ప్రేయర్ నేడు మన అగ్రిటెక్ లో ఆవిష్క ృతమైంది ఈ డ్రోన్ 10లీటర్ల నీటి సామర్థంతో రెండు బ్యాటరీలు అందిస్తున్నారు. బ్యాటరీలను ఒక్కసారి ఛార్జ్ చేస్తే 3ఎకరాలకు వస్తుంది ఒక ఎకరా కేవలం 5 నుండి 7 నిమిషాల వ్యవధిలో పిచికారి చేయడం జరుగుతుంది మరిన్ని వివరాల కోసం ఎనమాముల లోని మన అగ్రిటెక్ స్టోర్ ను సందర్శించి వివరాలు తెలుసుకోవాలని కోరారు.

# నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

## -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్




మహబూబాబాద్,ఫిబ్రవరి4,ప్రభాతవార్త:

నట్టల నివారణకు ప్రతి ఒక్కరు కృషిచేస్తూ జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లాలో నట్టల నివారణకు సంబందిత వైద్య, ఆరోగ్యశాఖ, ప్రోగ్రాం ఆఫిసర్, మహిళా శిశు సంక్షేమశాఖ, గ్రామపంచాయతీ, ఐకెపి, జిల్లాలోని అన్ని విద్యా సంస్థల్లో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక ప్రకారం ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు అంగన్వాడి, ఆశ, ఏఎన్ఎం, హాస్టల్ వెల్ఫేర్ ఆఫిసర్స్, ప్రిన్సిపల్స్, మండల వైద్య అధికారులు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేసి నులిపురుగుల నివారణ మందులను పంపిణి చేయాలన్నారు. అందరికి అవగాహన కల్పించడానికి అంగన్వాడి ఆశ కార్యకర్త ముఖ్యమైన పాత్ర పోషించాలన్నారు. నులి పురుగులు ఎలా వ్యాప్తి చెందుతాయి, పిల్లల ఆరోగ్యంపై వాటి ప్రభావం ఎంత అనేది మాత్రలు వేసే విధానం, మోతాదు, ఏ వయసు వారికి వెయ్యాలి అనే అంశాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. ఏజెన్సీ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలు అన్ని కవర్ చేయాలని సూచించారు. మాత్రలు వేసుకున్న వారి వివరాలు, వేసుకొని వారి వివరాలు నమోదు చేసుకొని స్పెషల్ డ్రైవ్ ద్వారా మాత్రలు అందించాలన్నారు. ప్రతి విభాగానికి నోడల్ అధికారిని నియమించి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈవో పురుషోత్తం, డిఆర్‌డిఓ మధుసూదన్‌రాజు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళిధర్, శ్రీనివాసరావు, డాక్టర్ రాములు, నర్సింహస్వామి, మెప్మా పిడి విజయ, ప్రోగ్రాం అధికారి శ్రీరాములు, సంబందిత ప్రాథమిక వైద్యాధికారులు పాల్గొన్నారు.

# పహాణీ డిజిటలైజేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

## -జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

రఘునాథపల్లి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :

భూరికార్డుల పహాణీ డిజిటలైజేషన్ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం రఘునాథపల్లి మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా సందర్శించి, ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా అయన రోజూవారీ భూరికార్డులకు సంబంధించిన పహాణీల డిజిటలైజేషన్ విధానాన్ని క్షుణ్ణంగా పర్యవేక్షించి, సిబ్బందికి పలుసూచనలు చేశారు. డిజిటలైజేషన్ ప్రక్రియను ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా వేగవంతం చేయాలని ఆదేశించారు. అనంతరం అక్కడినుండి ఎంపీడీవో కార్యాలయాన్ని సందర్శించిన నేపథ్యంలో గ్రామపంచాయతీలకు సంబంధించిన రెండవ అనుబంధ ఓటరు జాబితాలో నమోదైన, నమోదు కాని ఓటర్ల వివరాల్లో మార్పులు, చేర్పులు వంటి వాటిని ఎలాంటి తప్పులు దొర్లకుండా సక్రమంగా ఆన్లైన్ నమోదు చేయాలని సూచించారు. అలాగే ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల నిర్వహణకు సంబంధించి పోలింగ్ కేంద్రాల్లో తగిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ఈతనిఖీలో కలెక్టర్‌వెంట తహసిల్దార్ మహ్మద్ మోసీన్, సిబ్బంది పాల్గొన్నారు.

